




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 25 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 127 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో విషాదం

### అగ్నిప్రమాదంలో తండ్రీకూతుళ్ల మృతి



## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు

# అన్యాయం

### అసెంబ్లీలో తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం

### కెసిఆర్‌ను ఏకి పారేసిన సిఎం రేవంత్

### బిజెపితో పదేళ్లు అంటకాగి అన్యాయం చేశారని విమర్శలు



**హైదరాబాద్,జూలై24(అక్షరం న్యూస్):**
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తెలంగాణ శాసనసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, భారాస ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. అవగాహనా రాహిత్యంతో కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు కేసీఆర్ ఎందుకు రాలేదని సీఎం ప్రశ్నించారు 'మాకు జవాబు చెప్పండి చాలు. మీకు కేసీఆర్ అవసరం లేదు' అని కేటీఆర్ వ్యాఖ్యానించడంతో సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తండ్రి పేరు చెప్పుకొని నేను మంత్రిని కాలేదు. కింది స్థాయి నుంచి ఎదిగి ముఖ్యమంత్రిని అయ్యా. కేటీఆర్‌ది మేనేజ్‌మెంట్ కోటా అనుకున్నా. అంతకంటే దారుణం అని అన్నారు. ఆ వెంటనే కేటీఆర్ స్పందిస్తూ 'రేవంత్ పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చు' అని వ్యాఖ్యానించారు. దానికి రేవంత్ మళ్లీ కౌంటర్ ఇస్తూ 'పేమెంట్ కోటాలో సీఎంను కాలేదు. మొన్న భారాస నేతలు దిల్లీ వెళ్లి చీకట్లో మాట్లాడుకొని వచ్చారు' అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ స్పందిస్తూ 'మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి అయ్యానని సీఎం అనొచ్చా? సభా నాయకుడు అలా మాట్లాడొచ్చా?' అని ప్రశ్నించారు. ఆ తర్వాత మళ్లీ సీఎం రేవంత్ మాట్లాడుతూ కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 'మాకేమీ అక్కర్లేదు.. మీ ప్రేమ చాలని చెప్పిన మనిషి కేసీఆర్. విద్యుత్‌పై రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక విధానమే లేదు. రూ.7లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లిపోయారు. భారాస పదేళ్ల పాలనలో రాష్ట్రం దివాలా తీసింది. గత ప్రభుత్వ పరిపాలనలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. మీరేం చేశారో చూశాకే ప్రజలు తీర్పు ఇచ్చారు. భారాసకు అసెంబ్లీలో వచ్చిన మెజారిటీ లోక్‌సభ ఎన్నికల్లో రాలేదు. లోక్‌సభలో
గుండుసున్నా దక్కినా తీరు మారకుంటే ఎలా?ఇప్పటికైనా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం మాట్లాడాలని కోరుతున్నా' అని సీఎం అన్నారు. అనంతరం కేటీఆర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చర్చను సమర్థిస్తున్నట్లు తెలిపారు. 'విభజన


## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

# ఎప్పుడు?

### ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారు

### మహాలక్ష్మి పథకంతో కార్మికుల పెరిగిన భారం

### ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్ రావు



**హైదరాబాద్,జూలై24(అక్షరం న్యూస్):**
ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ఎప్పుడు పూర్తి చేస్తారు ? అపాయింట్‌మెంట్ డేట్‌ని ఎప్పుడు ప్రకటిస్తారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీపై అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇచ్చిన సమాధానాలు ఒకరకంగా చెప్పాలంటే బాధ్యతా రహితంగా, తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. జాప్యం జరగడానికి గల కారణాలు ఏంటీ? అన్నప్పుడు లేదండీ అన్నారని తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ప్రభుత్వం వచ్చి ఎనిమిదో నెల జరుగుతున్నది.

## ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే

### కెసిఆర్ సిద్దమా అని ప్రశనించిన సిఎం రేవంత్

### కెటిఆర్, హరీష్ రావుల ప్రశ్నకు సమాధానం

**హైదరాబాద్,జూలై24(అక్షరం న్యూస్):**
రాష్ట్రానికి నిధుల కోసం దిల్లీలో దీక్ష చేయాలని భారాస ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్ధం. తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.



## కెసిఆర్ పోరాటం రామాయణమంత

### తెలంగాణ శాసించే స్థాయిలోనే ఉండాలి

### యాచిస్తే కేంద్రం పట్టించుకోదు

### అనేక సందర్భాల్లో కేంద్రంతో పోరాడం

### బడ్జెట్ విక్షపై జరిగిన చర్చలె కెటిఆర్

**హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ)**
:కేంద్రంపై కేసీఆర్ ప్రభుత్వం చేసిన పోరాటం రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకుంటే భారతమంత అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశ అత్యున్నత సభ పార్లమెంట్. ఏపీ పునర్విభజన చట్టం ఏదైతో ఉన్నదో అందులో రెండురాష్ట్రాలకు హామీ ఇచ్చారు. అటు ఆంధ్రా, ఇటు తెలంగాణకు హామీలు ఇచ్చారు.



## కమలా హ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

### డెమోక్రటిక్ అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారు

### పోరాడితేనే విజయం దక్కుతుందన్న కమలా



## తెలంగాణకు ఎన్నో ప్రయోజనాలు సమకూరాయి

### పునర్విభజన చట్టం కింద ఎన్నో అభివృద్ధి పనులు

### తెలుసుకోకుండా బడ్జెట్‌పై పోటీపడి విమర్శలా

### బయ్యారం ఉక్కు సాధ్యంకాదనే పెట్టలేదు

### అసెంబ్లీలో తీర్మానంపై మండిపడ్డ కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై24(:
భారాస, కాంగ్రెస్ నేతలు పోటీపడి మరీ ప్రధాని మోదీని విమర్శిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లీస్తోందని, ఓట్ల కోసం తప్ప ప్రజలకు నిధులు ఖర్చు చేయట్లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాల కోసం కేంద్రం రూ.6లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని భారాస, కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. పునర్విభజన చట్టం కింద అనేక హామీలు అమలు చేశాం. రామగుండంలో విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేశాం



# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతో పోరాడాం. మోదీ సర్కారుపై తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేశాం. రాష్ట్ర హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతాం. యాచిస్తే ఏమీ రాదు.. శాసించి సాధించుకోవాలి. ఢిల్లీ తత్వం ఇంతకాలానికి కాంగ్రెస్‌కు బోధపడింది. భాజపాకు వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మీకేం ఇబ్బంది కేంద్ర వివక్షను ఎండగట్టడంలో మేం సహకరిస్తాం. గతంలో కేంద్రం సాయం చేయకపోయినా ఎంతో అభివృద్ధి చేశాం. రేవంత్ రెడ్డి కష్టపడే ఈ స్థాయికి చేరుకున్నారు. చిన్నవయసులోనే సీఎం అయ్యారు. కేంద్రం తెచ్చిన అన్ని బిల్లులకూ మేం మద్దతివ్వలేదు. దళితుడు రాష్ట్రపతి, తెలుగు బిడ్డ ఉపరాష్ట్ర అభ్యర్థులుగా అయ్యే సమయంలో మద్దతిచ్చాం. కేసీఆర్‌ను కాదు.. ధైర్యముంటే మోదీని తిట్టండి. ఎన్నికలకు ఆరు నెలల ముందు రాజకీయాలు చేద్దాం. ఎన్నికల తర్వాత నాలుగున్నరేళ్లు ప్రజల గురించి ఆలోచిద్దాం. ఏం చేసినా బహిరంగంగానే చేశాం.. చీకటి ఒప్పందాలు మాకు అలవాటు లేదు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ ఇవ్వకుంటే మేమేం చేస్తాం అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ పవర్ సర్కిల్‌ను ప్రైవేటు వాళ్లకు ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదు. ఎవరో పత్రికల్లో రాసినదాన్ని పట్టుకుని సభలో మాట్లాడితే ఎలా? కేటీఆర్ సభతోపాటు రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. భారాస వాళ్లలా ఏది పడితే అది చేసేవాళ్లం కాదు. సింగరేణి అంశంపై చర్చించేందుకు మేం సిద్ధం అని భట్టి స్పష్టం చేశారు.తెలంగాణలో శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగని చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉండి సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మాట్లాడించడంపై కేటీఆర్ విమర్శించగా.. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉందని.. బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చకు అనుమతించాలని కోరామని.. సభకు లేట్‌గా వచ్చిన సభ్యుడు అసలు విషయం తెలుసుకోకపోతే ఎలా అన్నారు. నాలుగు కోట్ల తెలంగాన ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారంటే రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష సభ్యులు వివాదాల జోలికి వెళ్లకుండా స్జబెక్ట్‌పై మాట్లాడాలని సూచించారు. సభలో ముఖ్యమైన అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు సభను కేటీఆర్ తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గాలివాటం మాటలను సభలో మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా ప్రతిపక్షం తమ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. ఢిల్లీ వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకున్నారని.. సభలో ఆ చీకటి ఒప్పందాల గురించి చెప్తారా.. లేదా బడ్జెట్‌పై ఇంకేమైనా వాళ్ల అభిప్రాయం చెబుతారో తెలుసుకోవడానికి చర్చను ప్రారంభించామన్నారు. ఇప్పటిరవకు కేటీఆర్ పేమెంట్‌కోటా అనుకున్నానని.. కానీ ఇప్పుడే ఆయన అబ్సెంట్ ల్యాండ్ లార్డ్ అని తేలిందన్నారు. మా నాన్న మాకు చదువు లేకపోయినా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తాము స్వయం కృషితో రాజకీయాల్లో ఎదిగామన్నారు. జడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేశానని.. తాను తండ్రిని అడ్డుపెట్టుకుని మంత్రి అవ్వలేదన్నారు. అవతలి వారిని కించపర్చాలనే ఉద్దేశంతో అహంకారపూరితంగా
మాట్లాడటం సరికాదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేంద్రంలోని మోదీ తీసుకున్న అన్ని నిర్ణయాలకు మద్దతు తెలిపారన్నారు. జిఎస్టీ, రైతు చట్టాలపై కేంద్రంలో బీజేపీకి కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. తెలంగాణను అప్పులలోకి నెట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మోదీతో పదేళ్లపాటు స్నేహం చేసిన కేసీఆర్.. ఇప్పుడు కాంగ్రెస్‌ను దోషిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తెలంగాణ హక్కుల కోసం మాట్లాడితే ప్రజలు విశ్వసిస్తారని.. లేదంటే ప్రజలు బీఆర్ఎస్ నాయకులను క్షమించబోరన్నారు. ఎన్నో రకాల జబ్బులు ఉన్న వ్యక్తి.. నేను ఎంతో ఆరోగ్యంగా ఉన్నా.. తనకు పెళ్లికి పిల్ల కావాలని అడిగినట్లు బీఆర్ఎస్ తీరు ఉందన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి పాపాలు పోగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసినట్లు బీఆర్ఎస్ పరిస్థితి ఉందన్నారు.

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం

# ఎప్పుడు?

ఇంకా జాప్యం జరుగలేదని చెప్పారు. ఎప్పటిలోగా ఈ ప్రతిపాదనలు అమలు చేసి.. నియమితరోజు ప్రకటించడం అవుతుందా? అంటే పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన పక్రియ పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం అని చెప్పారు. ఎనిమిది నెలల సమయం సరిపోదా?' అంటూ ప్రశ్నించారు. వచ్చే పీఆర్సీ పరిధిలోకి ఆర్టీసీ కార్మికులను చేరుస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తాం. ఆర్టీసీ బస్సులను ఆధునికకీరించి.. విస్తరిస్తాం. అధునాతమైన సౌకర్యాలతో కొత్త సర్వీసులను ప్రారంభిస్తాం. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తాం' అని మేనిఫెస్టోలో చెప్పారు. విషయాల్లోకి వెళ్లకుండా మంత్రిని సూటిగా ప్రశ్నించ దలచుకున్నాను. మంత్రి ఎప్పటిలోగా అపాయింటెడ్ డే ప్రకటిస్తారు ? ఏ రోజు నుంచి ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు ? పరిశీలనలో ఉంది.. చూస్తాం.. చేస్తామని కాలయాపన చేయడం కాదు. ఖచ్చితమైన తేదీని ఈ సభ ద్వారా ఆర్టీసీ కార్మికులకు చెప్పాలని మంత్రిని కోరుతున్న. యూనియన్ పునరుద్ధరిస్తామని మీరు హామీ ఇచ్చారు. యూనియన్ పునరుద్ధరణ ఎప్పటిలోగా చేస్తారు ? మాకున్న సమాచారం ఏందంటే ప్రభుత్వం నుంచి యూనియన్‌ను పునరుద్ధరించేది లేదని ఉత్తర్వులు ఇచ్చినట్లుగా మా దృష్టికి వచ్చింది. ఉత్తర్వులు ఇచ్చారా? లేదా? ఇవ్వకపోతే ఎప్పటిలోగా యూనియన్‌ను పునరుద్ధరిస్తారు' అంటూ నిలదీశారు. ఆర్టీసీలో చనిపోయిన కార్మికులకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పిల్లలకు పర్మినెంట్ ఉద్యోగం ఇచ్చేవాళ్లం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పర్మినెంట్ ఉద్యోగం అనే నిబంధన తీసివేసి.. మరో స్కీమ్‌ను పెట్టి కేవలం రూ.15వేల జీతం ఇచ్చి మూడేళ్లు పని చేస్తే అప్పుడు పర్మినెంట్ చేస్తామని చనిపోయిన కార్మికులకు మీ ప్రభుత్వం అన్యాయం చేసినమాట వాస్తవమా? ఇది ఎందుకు తెచ్చారు ? గత ప్రభుత్వంలాగా చనిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే రెగ్యులర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి, మంత్రి నె÷-లకెస్ రోడ్‌లో మా ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిన బస్సులు వస్తే జెండా ఊపారు సంతోషం. ప్రభుత్వం నిరంతర పక్రియ. అయితే, జెండా ఊపిన సందర్భంగా కార్మికులకు రూ.300కోట్ల చెక్కును సీఎం చూపించారు. ఇగో కార్మికులకు పీఆర్సీ బకాయిలు విడుదల చేస్తామని చెక్కు చూపారు. పాపం మంత్రి సీఎం వెళ్లిపోయాక డమ్మీ చెక్కులు కార్మికులు ఇచ్చి ఫొటోలు దిగారు. ఈ చెక్కులు ఫిబ్రవరి 10, 2024 రోజున ఇచ్చారు. మనం ఇవాళ జూలై నెలలో ఉన్నాం. దాదాపు ఐదునెలలైనా నెక్లెస్‌రోడ్ నుంచి ఆ చెక్కు బస్ భవన్‌కు చేరలేదు. ఆ చెక్కు ఎప్పుడు చేరుతుంది ? ఎప్పుడు ఇస్తరు చెప్పాలని కోరుతున్నా'నన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులపై పనిభారం మోపుతున్నారని.. కొత్త ఉద్యోగులను ఎప్పుడు నియమిస్తారని మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రశించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ.. 'మహాలక్ష్మి పథకం తెచ్చారు సంతోషం. అభినందిస్తున్నాం. ఈ పథకానికి నెలనెల బిల్లులు విడుదల చేయని మాట వాస్తవమా మహాలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి ఇవ్వాల్సిన నిధులు ఎన్ని ఇప్పటి వరకు ఇచ్చినవి ఎన్ని.. ఇవ్వకపోవడం వల్ల కార్మికుల పీఎఫ్, సీసీఎస్ డబ్బులు మళ్లించి
కార్మికులకు జీతాలు ఇచ్చిన మాట వాస్తవమా? ఆ నిధులు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు. గతంలో మా ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇస్తే ఆర్టీసీ కార్మికులకు 44శాతం ఇచ్చాం. గత తెలుగుదేశం ప్రభుత్వంలో కార్మికులకు బడ్జెట్‌లో రూ.100కోట్లు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200కోట్లు పెట్టింది. కానీ, ప్రభుత్వం రూ.1000కోట్లు, రూ.1500కోట్లు, రూ.1500కోట్లు బడ్జెట్‌లో పెట్టి ఆర్టీసీ సంస్థను కాపాడాం' అన్నారు. మధ్యలో హరీశ్‌రావు మాట్లాడుతుండగా మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగానికి అడ్డు తగిలారు. క్వశ్చన్ అవర్‌లో ప్రసంగాలు ఇస్తున్నారన్నారు అన్నారు. దీనికి హరీశ్‌రావు స్పందిస్తూ సూటిగా మంత్రికి ప్రశ్నలు వేశానన్నారు. ఆర్టీసీకి సంబంధం విషయాలు,రాజకీయాల జోలికి వెళ్లలేదని స్పష్టం చేశారు. ఆ తర్వాత మాట్లాడుతూ.. 'ఆర్టీసీలో దివ్యాంగులు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులకు రాయితీతో బస్‌పాస్‌లు ఇస్తాం. ఈ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లో రాయితీలకు సంబంధించి ఒక్క రూపాయి ఇవ్వమని మాట వస్తవమా? ఆ డబ్బు ఎంతా? ఎప్పటి వరకు ఇస్తారు ? ఇవ్వకపోవడానికి గల కారణాలు ఏంటీ? అని ప్రశ్నించారు. కార్మికులకు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్ ఉంటుంది. డ్రైవర్లు, కండక్టర్లు ఎనిమిది గంటలకంటే ఎక్కువ పని చేయకూడదని ఉంటుంది. అందులో మహిళా కండక్టర్లు కూడా ఉన్నారు. వారిని 16గంటలు, 18 గంటలు పని చేయించడం వల్ల పని ఒత్తిడికి లోనై వందల సంఖ్యలో కార్మికులు చనిపోతున్న మాట వాస్తవమా? మహాలక్ష్మి పథకం వచ్చాక ఓవర్‌లోడ్ కావడం ద్వారా పనిగంటల భారం పెరిగి.. దానికి సరిపడా కండక్టర్లు, డ్రైవర్లను నియామకం చేయకపోవడం వల్ల కార్మికులు ఓవర్‌టైం చేసి ఇబ్బందులుపడున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? దానికి అనుగుణంగా నియామకం ఎప్పటిలోగా చేస్తారు? ప్రభుత్వాన్ని రాజకీయాల్లోకి వెళ్లకుండా వెంటనే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పక్రియ ఏర్పాటు చేయాలని.. స్పెసిఫిక్ డేట్ ఇచ్చి.. రాష్ట్రంలో ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు ఈ సభ ద్వారా తీపికబురు అందించాలని స్పీకర్ ద్వారా సీఎం, రవాణాశాఖ మంత్రిని కోరుతున్నా'నన్నారు.

# తెలంగాణకు ఎన్నో ప్రయోజనాలు సమకూరాయి

కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని శంకుస్థాపన చేశారు. గిరిజన వర్సిటీ కోసం కేంద్రం నిధులు మంజూరు చేసింది. జీఎస్టీ పరిహారం కింద రూ.7వేల కోట్లు అందజేశాం. జాతీయ రహదారుల కోసం రూ.1.10లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటికే రూ.వేల కోట్లతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కోసం రూ.700 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం రూ.1,248 కోట్లు కేటాయించింది'అని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై రేవంత్ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తాను ఎంపీ పదవిలో ఉండాలనేది సికింద్రాబాద్ ప్రజల నిర్ణయమని.. తాను పదవిలో ఉండాలా లేదా అనేది తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారన్నారు. రేవంత్ రెడ్డి తనకు పదవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. తన చివరి శ్వాస వరకు కమలం జెండా పట్టుకుంటానని.. బీజేపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. తాను ఎవరికీ బానిసను కాదని.. వ్యక్తుల కోసం తాను రాజకీయం చేయడం లేదన్నారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతానికి మాత్రమే తాను బానిసనని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్‌లా తాను సోనియాగాంధీ బానిసను కాదని.. చివరి వరకు బీజేపీ జెండానే పట్టుకుంటానని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన బ్జడెట్.. కుర్చీ బచావో బ్జడెట్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి స్పందించారు. కుర్చీ బచావో అనేది కాంగ్రెస్ నైజమని.. కుర్చీని కాపాడుకోవడం కోసం రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రేవంత్ తనకు సుద్దులు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి
ఎన్నో విధాలా సాయం చేస్తోందని.. భవిష్యత్తులోనూ సాయం కొనసాగుతుందన్నారు. కనీస అవగాహన లేకుండా బడ్జెట్‌లో తెలంగాణకు ఏమి లేదంటే కేందప్రభుత్వాన్ని తిట్టడం సరికాదన్నారు. కేంద్రాన్ని తిట్టడానికి అసెంబ్లీని కేంద్రంగా చేసుకున్నారని ఆరోపించారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా ధర్నా చేస్తామని చెప్పడానికి రేవంత్‌కు నోరు ఎలా వచ్చిందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఢిల్లీకి రాగానే చెక్కులు రాసిస్తారా అన్నారు. దీక్ష చేసినంత మాత్రాన తెలంగాణకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. తెలంగాణలో సైనిక్ స్కూల్ రాకపోవడానికి కారణం ఎవరో రేవంత్ రెడ్డినే చెప్పాలన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి అడుగుతున్నారని.. అక్కడ ఐరన్ ఓర్ సరిగ్గాలేదన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎందుకు పెట్టలేదో కేసీఆర్‌ను ఎప్పుడైనా అడిగారా అంటూ ప్రశ్నించారు. ప్రధాని మోదీ భూముల వ్యాపారం చేయడం లేదని కిషన్ రెడ్డి తెలిపారు.

# కెసిఆర్ పోరాటం రామాయణమంత

35పైగా హామీలు ఇచ్చారు. ఒక రాష్ట్రానికి చేయూతనిచ్చి.. మరో రాష్ట్రానికి మొండిచేయిచూపడం అన్యాయం. పక్కవారు బాగుపడితే సంతోషపడుతాం. ఆంధ్ర రాష్ట్రానికి డబ్బులు ఇచ్చారు సంతోషం. మనకు ఇవ్వలేదనే తెలంగాణలోని ప్రతిబిడ్డలో ఉన్నది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇంత చిన్నచూపా అనే బాధ తప్పకుండా ఉన్నది. తెలంగాణ హక్కులను ఎవరు హరించినా.. ఎవరు ఇబ్బంది పెట్టినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారి మెడలు వంచే బాధ్యత.. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీగా.. తెలంగాణ గడ్డపై పుట్టిన పార్టీగా బీఆర్ఎస్‌దేననే మాట గుర్తు చేస్తున్నాను. కేసీఆర్ పోరాట పటిమ.. చేసిన కార్యక్రమాలు చెప్పాల్సి వస్తే.. పదేళ్లు కేంద్రంపై చేసిన ప్రయత్నాలు చెప్పాల్సి వస్తే రాసుకుంటే రామాయణమంతా.. చెప్పుకంటే భారతమంతా అంత కథ ఉన్నది. తప్పకుండా తీసుకురావాల్సిన బాధ్యత మామీద ఉన్నదని భావిస్తున్నాం' అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డదో లేదో.. సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయకముందే తెలంగాణలోని ఏడుమండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఆనాడు పోలవరం ముంపులో ఆంధ్రాలో కలిపితే మొట్టమొదటిగా స్పందించింది.. రాష్ట్రం బంద్‌కు పిలుపునిచ్చింది.. ఆ నాటి మా పార్టీయే. ప్రభుత్వం ఏర్పాటు చేయకపోయినా కొట్లాడింది మేమే. 2014, సెప్టెంబర్ 7న కేసీఆర్ ప్రధానిని కలిసి తెలంగాణ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వండి.. హోదా ఇవ్వండని కోరారు. ఒకసారి కాదు 1.15లక్షల కోట్లు రాష్ట్రానికి ఇవ్వాలని సీఎంగా
కేసీఆర్ ఆ నాడు 2016 ఫిబ్రవరి 12లో కోరారు. ఇలా ఎన్నో సందర్భాల్లో కలిశాం. ఒక్కసారి కాదు.. ఎక్కని కొండ లేదు.. మొక్కని బండలేదు అన్నట్లు ప్రతి ప్రాజెక్టు విషయంలో కేంద్రం వద్దకు పలుసార్లు పోయాం. కొన్ని సాధించాం.. కొన్ని సాధించలేకపోయాం. రకరకాల ప్రయత్నాలు చేశాం. వివక్షపూరిత వ్యవహారం చేసినప్పుడు సీఏఏ, ఎన్‌పీఏ, ఎన్ఆర్‌సీలాంటి విషయాల్లో తెలంగాణ శాసనభలో తీర్మానాలు ప్రవేశపెట్టి పాస్ చేసి కేంద్రానికి నిరసన తెలిపాం. విద్యుత్ చట్టం తెచ్చి మోటార్లకు మీటర్లు పెట్టాల్సిందేనని మెడపై కత్తిపెడితే దాన్ని వ్యతిరేకిస్తూ సభలో తీర్మానం చేశాం. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ విషయంలో నిరసన తెలిపాం. ఈ సందర్భంగా ప్రసంగానికి భట్టి విక్రమార్క అడ్డు తగిలారు. దీనికి స్పందిస్తూ వివక్ష ఇవాల్సింది కాదు పదేళ్లది' అన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నా లెక్కలేదు. ఓబీసీ గణన కావాలని స్టేట్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆఖరికి కేంద్రం రైతుచట్టాలు రైతులకు వ్యతిరేకంగా చేస్తే పార్లమెంట్‌లో నిరసన తెలిపాం. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే మీకెందుకు ఇబ్బంది ? ఏం చెప్పాలో పంపండి. మాట్లాడుతాం. ఏం మాట్లాడాలో మీరే చెబుతారా? ఇది టూమచ్. నేను సీనియర్ సభ్యుడిని. ఐదుసార్లు గెలిచివచ్చాను. ఏం మాట్లాడాలో తెలుసు. హౌస్‌లో ఎలా ఉండాలో తెలుసు. ఈ రకంగా డిక్టేట్ చేయడం సరికాదు. మా పార్టీ పరంగా గతపదేళ్లు ప్రభుత్వంలో కేంద్రం ధాన్యం కొనుగోలు చేయనంటే మొత్తం కేబినెట్ సీఎంతో సహా.. నూకలు తినండి అంటే ఢిల్లీలో ధర్నా చేసి వచ్చిన వాళ్లం. మాకు ఏం కొత్తకాదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది టీఆర్ఎస్ ఎంపీలు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలో ఇక్కడ మాత్రమే కాకుండా ఢిల్లీలో నిరసన తెలిపింది మా ఎంపీలే'నన్నారు. కంటోన్మెంట్ విషయంలో కేంద్రం ఇబ్బందిపెడుతుంటే వాటిని లేవనెత్తింది మేమే. కోటి ఆశలతో ఏర్పడిన ఈ రాష్ట్రంలో కేంద్ర బడ్జెట్‌లో నిన్న అన్యాయం జరిగింది. రేవంత్‌రెడ్డి చిన్న వయసులోనే సీఎం అయ్యారు. కష్టపడి వచ్చారు. సంతోషం. రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు. ఉత్సాహంగా చాలా ఉత్సాహంగా ప్రధానిని, కేంద్రమంత్రులను కలిశారు. కలిసి ఎన్నో విజ్ఞాపనలు చేశారు. మేం ఇచ్చినట్లే మీరు రేవంత్‌రెడ్డి వినపత్రాలు ఇచ్చారు. కానీ, న్యాయం మీకు జరుగలేదు. మేం మొదటి చెప్పేది అదే. ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పుడూ చెప్పేవారు. యాచిస్తే రాదు తెలంగాణ.. శాసిస్తే తెలంగాణ వస్తది చెప్పేవారు. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం. శాసించే స్థితిలో తెలంగాణ ఉండాలి. ఆనాడు సహకారం అందించినా,.. సమరం సాగించినా తెలంగాణ ప్రయోజనాలకే. ఏ రకమైన లాలూచి.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాజీపడలేదు. ఏడుమండలాలు గుంజుకున్నప్పుడు నిరసించింది మేమే.. నిరసన తెలిపింది మేమే. పదేళ్లలో ఐదేళ్లు కేంద్రంలో ఎంపీగా ఉన్నారు. ఒక్కరోజు గొంతు విప్పారా? తెలంగాణ రాష్ట్రం రావాల్సిన హక్కుల గురించి పార్లమెంట్‌లో ప్రసంగించారా? అంటూ నిలదీశారు. కేటీఆర్ ప్రసంగానికి స్పీకర్ మాట్లాడుతూ.. తీర్మానంపై మాట్లాడాలని సూచించగా.. తీర్మానం ఎక్కడ పెట్టారని ప్రశ్నించారు. నోటిమాటలతో తీర్మానాలు కావాన్నారు. చర్చపై మాట్లాడుతున్నాం. మీరు రాసిస్తే అదే చదువుతా. చర్చలో పాల్గొని మాట్లాడున్నాం. హైకోర్టు విభజన కూడా పోరాటాలతోనే సాధించాం. కృష్ణా జలాల విషయంలో ట్రిబ్యునల్ తేల్చాలని.. రెఫర్ చేయాలంటే పదేళ్ల వెంటపడితే.. చివరకు కేసీఆర్ గట్టిగా నిలదీస్తే మొన్న ట్రిబ్యునల్‌కు రెఫర్ చేశారు. మేం సాధించిన అతిపెద్ద విజయం. అందుకే శాసించి సాధించుకోవాలి తప్పా.. యాచిస్తే కేంద్రం లొంగదు' అన్నారు.



# కమలా హ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

వాషింగ్టన్,జూలై24: అధ్యక్ష అభ్యర్థిగా పోటీకి సిద్ధమవుతున్న అమెరికా ఉపాధ్యక్షురాలు తొలి ప్రసంగం చేశారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అన్న ఆమె.. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్ల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హారిస్ దాదాపు ఖరారైనట్లే. పార్టీల మెజార్టీ నేతలు ఆమెకు మద్దతు ప్రకటించడంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పరిణామాల అనంతరం తొలిసారిగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె.. దేశ భవిషత్తు కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని తెలిపారు.
విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్ద పెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలు జరుపుతున్నారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చిన వారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారు. కానీ, మా పార్టీ అలా కాదు. మేం ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నాం. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే మాకు 24 గంటల్లోనే (హారిస్ అభ్యర్థి అవుతారన్న వార్తల తర్వాత) భారీ ఎత్తున విరాళాలు అందాయి. ప్రజల మద్దతుతోనే అది సాధ్యమైంది. ప్రజా ప్రయోజనాలే తొలి ప్రాధాన్యంగా మేం పాలన అందిస్తాం అని కమలా హారిస్ తెలిపారు. ఈ దేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారు. కానీ మేం అలా జరగనివ్వం. అమెరికన్ల భవిష్యత్తు తరాల కోసం, స్వేచ్ఛ కోసం మేం పోరాడుతాం. అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలి. మాతృత్వపు స్వేచ్ఛను మేం గౌరవిస్తాం. తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుంది. వారేం చేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటాం అని హారిస్ అన్నారు. పోరాడినప్పుడే విజయం దక్కుతుంది అని పేర్కొన్నారు.

# ఢిల్లీలో దీక్షకు నేను సిద్ధమే

పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై రాష్ట్ర శాసనసభలో ఇవాళ చర్చ సందర్భంగా అన్ని పార్టీలు తమ అభిప్రాయాలను
వెల్లడించాయి. బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ ఇప్పటికే మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సరైన విధానాన్ని పాటించలేదని విమర్శించారు. అనంతరం తీర్మానంపై తన అభిప్రాయాన్ని వినిపించారు. ఆ తర్వాత మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. తెలంగాణకు అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన తీర్మానాన్ని తాము ఏకగ్రీవంగా ఆమోదిస్తామని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే విషయం వాస్తవమని హరీశ్‌రావు అన్నారు. ఈ అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామంటే వచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతేకాదు, బ్జడెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి చూపినందుకు నిరసనగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో దీక్ష చేస్తానంటే తాము మద్దతిస్తామని చెప్పారు. అయితే అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ దీక్షకు వస్తానంటే తాను తప్పకుండా దీక్ష చేస్తానని అన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిన తీర్మానాన్ని నిరసిస్తూ బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలో విషాదం

**హైదరాబాద్,జూలై24(అక్షరం న్యూస్):**
హైదరాబాద్ పాతబస్తీ జియాగూడలోతీవ్ర విషాదం చోటుచేసుకున్నది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జియాగూడలోని వెంకటేశ్వరనగర్ ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మృతిచెందారు. అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫర్నీచర్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలను మార్పాలనుకునేలోపే పై అంతస్తులకు వ్యాపించాయి. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన ఏడు కుటుంబాల వారిని రక్షించారు. అయితే రెండో సఅంతస్తులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని పోలీసలు ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పదేండ్ల బాలిక శివప్రియ మరణించగా, మరికొద్ది సేపటికే ఆమె తండ్రి శ్రీనివాస్ కూడా మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు

# మంత్రి పదవి కోసం పైరవీలు అక్కర్లేదు

## కావాలనుకుంటే సిఎంనే అవుతా

## రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర కామెంట్స్



**హైదరాబాద్,జూలై24(అక్షరం న్యూస్):**
రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రి పదవి కోసం పైరవీలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అయ్యేదుంటే ముఖ్యమంత్రి కావచ్చునని ఆయన పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశాంత్ రెడ్డీ, మల్లారెడ్డి, గంగుల కమలకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో రాజగోపాల్‌రెడ్డి సంభాషించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గేమ్ ఇప్పుడు స్టార్ట్ అయిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఒకరు జైలుకు వెళ్లే వారి జాబితాలో తొలి స్థానంలో ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి లాంటి వారిని తాము కొనుగోలు చేయలేమన్నారు.
గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్... రూ. 20, రూ. 30 కోట్లు ఇచ్చి రేటు ఎక్కువ పెట్టి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. కానీ తాము మాత్రం రూ.5, రూ. 10 కోట్లకు మాత్రమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడుగుతున్నామని చెప్పారు. అందుకే ఇంకా 26 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లోకి రాలేదని స్పష్టం చేశారు. ఇక గతంలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో రూ.300 కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. మహాభారతంలో కర్ణుడిని ఓడించినట్లు తనను ఆ ఉప ఎన్నికల్లో ఓడించారన్నారు. అయితే మునుగోడు ఉప ఎన్నికల ఎఫెక్ట్ బీఆర్ఎస్‌పై తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ పడిందన్నారు. అందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారాన్ని కోల్పోయారని ఆయన సోదాహరణగా వివరించారు.

## విద్యుత్ తీగలు తెగిపడి ఒకరు మృతి

చిత్తూరు,జూలై24: చిత్తూరు జిల్లా పులిచర్ల మండలం గొట్టిగంటివారిప్లలె సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఐదుగురి పరిస్థితి విషమంగా మారింది. ఒంగోలుకు చెందిన ఏవీఆర్ సంస్థలో బిహార్, ఒడిశా కు చెందిన నిర్మాణ రంగ కూలీలు పనిచేస్తున్నారు.వీరంతా గొట్టిగంటివారి ప్లలె వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో విద్యుత్ తీగలు తెగిపడి ఒకరు మృతి చెందగా 13 మందికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను పోలీసులు తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# నేత్రదాత నీకు జోహార్లు : సంస్మరణ సభలో తాసిల్దార్

**ఓదెల/ పెద్దపల్లి జులై 24(అక్షరం న్యూస్)**

ఓదెల మాజీ సర్పంచ్ పితృమూర్తి అయినా ఆకుల సాంబయ్య ఇటీవల మృతి చెందగా తన పదకొండవ రోజు సందర్భంగా నేత్రదాతకు సంస్మరణ సభ సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తాసిల్దార్ బి యాకన్న డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్. వివిధ రాజకీయ ప్రముఖులు హాజరై మృతుడు నేత్రదాత కు ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు ఈ సందర్భంగా సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి మాట్లాడుతూ వాస్తవానికి సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర దాన కార్యక్రమానికి మొదటి నుండి నేత్రదాత కుమారుడైన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మా వెన్నంటి ఉండి మమ్మల్ని ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ ఎంతో ముందుకు నడిపించిన ఘనత ఆకుల మహేందర్ కే దక్కిందని వారికి మనస్ఫూర్తిగా సదా ఆశయ ఫౌండేషన్ తరపున అభినందనలు తెలియజేశారు తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ మానవ శరీరం ఎంతో విలువైనదని దాని విలువ తెలియక మనం దాన్ని మట్టి పాలు కాల్చి బూడిద చేయడం జరుగుతుందని ప్రజలంతా చైతన్యవంతులై చనిపోయిన వెంటనే సదా ఆశయ ఫౌండేషన్ వారికి తెలియజేస్తే వారు వెంటనే స్పందించి అవయవ నేత్రాలను సేకరించి ఎందరికో పునర్జన్మ ను ప్రసాదిస్తున్నారని చాలామంది సరియైనటువంటి అవయవ శరీర దానాలు దొరకక చాలామంది మృతి చెందుతున్నారని సదా ఆశయ ఫౌండేషన్ వారు మంచి ఆలోచనతో కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా సూపును ప్రసాదించడమే కాకుండా వారి బ్రతుకు ఉన్నంత కాలం నాకు నేత్రాలను దానం చేసిన వారి కుటుంబాలు ఎల్లవేళలా భగవంతుడు చల్లగా చూడాలని ప్రతిరోజు మొక్కుకుంటారని మరి మనం చనిపోయిన మన నేత్రాలతో మళ్లీ ప్రపంచాన్ని చూడగలిగే భాగ్యం కలుగుతుందని అన్నారు ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్న సదా ఆశయ ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని వారి సేవలు మరువలేని అని అన్నారు ఈ సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్

రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె.యస్.వాసు. మాట్లాడుతూ మాజీ సర్పంచ్ అయిన ఆకుల మహేందర్ ప్రోత్సాహంతో 170 పైగా నేత్రదానాలు చేయడం జరిగిందని చూపు లేని వారికి చూపును ప్రసాదించే కార్యక్రమంలో మేము పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎంతో మందికి చూపులేని వారికి వెలుగునిచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు మాకు దేవుడిచ్చిన ఒక గొప్ప వరమని అన్నారు వాస్తవంగా మృతి చెందిన రెండు నేత్రలతో నలుగురికి చూపును ప్రసాదించేలా ప్రయత్నాలు చేస్తున్నారని గొప్ప కార్యక్రమం విజయవంతం కావాలని మరి చూపు లేని వారికి చేయూతనిస్తూ వారి



జీవితాల్లో వెలుగు నింపే భాగ్యం కలిగినందుకు ఎంతో సంతోషిస్తున్నామని ప్రజలు చాలామంది అవయవ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు నేత్రదానానికి సహకరించిన నేత్రదాత సతీమణి మాజీ సర్పంచ్ ఆకుల ఉదయాదేవి కుమారుడు సంజయ్ కరీంనగర్ ఎంపీడీవో కోడలు రమ కుమారుడు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ లకు సదా ఆశయ ఫౌండేషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం తాసిల్దార్ బి యాకన్న డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ చేతుల మీదుగా నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపకం అందజేశారు ఈ కార్యక్రమంలో నూక రమేష్ రామకృష్ణ వాసు పృథ్వీరాజ్ నరహరి లగిశెట్టి చంద్రమౌళి క్యాతం మల్లేష్ అల్లం సతీష్ డాక్టర్ వెంకటేశ్వర్లు సంతోష్ వినోద్ తో పాటు వివిధ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

## -బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్...

భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై24/అక్షరం న్యూస్ :

దివ్యాంగులపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, స్మిత సబర్వాల్ దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక భాధ్యత గల ఐఏఎస్ అధికారి అయివుండి దివ్యాంగుల గురించి మాట్లాడింది పూర్తిగా మానవత్వానికే విరుద్ధమన్నారు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే ప్రభుత్వ అధికారి ఈవిధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. సివిల్ సర్వెంట్ అధికారులంటే వారికి ప్రజల పట్ల ప్రేమ, దయ, కరుణ,సానుభూతి ఉండాలి. సమాజంలో ఏదో అవయవ లోపం వల్ల పుట్టిన దివ్యాంగులకు యూపీఎస్సీ పరీక్షలకు కావాల్సింది మెదడు అని తెలియదా అని ప్రశ్నించారు?.. స్మిత సబర్వాల్ వ్యాఖ్యలు మానవత్వానికే మచ్చ అని ఆమె తక్షణమే క్షమాపణ చెప్పకపోతే ఆమెను మానసిక వికలాంగురాలనే అనుకోవాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఓ అధికారి దివ్యాంగులను కించపరచడం సరికాదని ఇటువంటి వ్యక్తి ఐఏఎస్ ఉద్యోగానికి పనికిరాదని యూపీఎస్సీ ఈమెపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఆమెకు ఇచ్చిన పోస్టులన్ని తీసేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా




అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,మాలోత్ వీరు నాయక్,వంగా రవిశంకర్,తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం

## తెలంగాణ గిరిజన సంఘం...

**మహబూబాబాద్ /గార్ల /జులై 24/అక్షరం న్యూస్...**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెల గారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం (టీ జి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి వెంకన్ననాయక్, బి హరి నాయక్ లు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారని అన్నారు. గిరిజన సంక్షేమానికి గతేడాది 7273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్లో ఏకంగా 13000 కోట్లు కేటాయించినట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. గతేడాది బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా సవరించిన అంచనా 7273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించామని నమ్మించే ప్రయత్నం చేసిందన్నారు. కేవలం 539 కోట్లను మాత్రమే పెంచి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. గిరిజన తెగల్లో నిరుద్యోగం,ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్టీసి ద్వారా ఆర్థిక అభివృద్ధికి రుణాలు ఇచ్చి తోడ్పడాల్సిన కేంద్ర ప్రభుత్వం అరకొర నిధులతో మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం భవనాలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం గిరిజనులకు ద్రోహం చేయడమేనని అన్నారు. గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగల అభివృద్ధికి గత బడ్జెట్లో 256 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో కేవలం 20 కోట్లు మాత్రమే కేటాయించడం అత్యంత విషాదకరమైన అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి





వచ్చిన గత పదేళ్లకాలంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒక్క కొత్త పథకాన్ని ప్రకటించకపోగా కేంద్ర బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్ళించిందని ఆరోపించారు. సబ్ ప్లాన్ కు గత బడ్జెట్లో 102 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 1 లక్షా 19 వేల కోట్లు కేటాయించగా ఇందులో కేవలం 25 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసి మొత్తం ఖర్చు చేశామని దొంగ లెక్కలు చూపుతున్నారన్నారు. ఈ ఏడాది సబ్ ప్లాన్ కింద 1 లక్షా 24 వేల కోట్లు కేటాయించిందని సబ్ ప్లాన్ నిధులు నేరుగా గిరిజనుల అభివృద్ధికే ఖర్చు చేయాలని ఇతర జనరల్ పథకాలకు దారి మళ్లించకూడదని రాజ్యాంగ నియమాలు ఉన్న వాటిని పరిగణలోకి తీసుకోకుండా కార్పొరేట్లకు రాయతీలు ఇవ్వడానికి వేలకోట్లు దారి మళ్ళిస్తున్నదని అన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం...

## బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై నిధులు కేటాయించకపోవడం విచారకరం...
## కేంద్రంతో కొట్లాడి ఉక్కుపరిశ్రమ ఏర్పాటుకు నిధులు తీసుకురాకపోత బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి...
## కట్టేబోయిన శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు...
## సీపీఐ ఆద్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం...

**మహబూబాబాద్ /గార్ల /జులై 24/అక్షరం న్యూస్...**

కేంద్ర బడ్జెట్ సమావేశాల లో తెలంగాణ రాష్టానికి మొండి చేయి చూపడాన్ని నిరసిస్తు సీపీఐ మండల పార్టీ ఆద్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, బడ్జెట్లో తెలంగాణకు, మహబూబాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,బిజెపి సర్కార్ ను నిలదీశారు. మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నిధులు కేటాయించకపోవడం విచారకరం అన్నారు. గిరిజన యూనివర్సిటీకి నిధులు ఏవి, కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ కు నిధులు ఇవ్వరా అని అన్నారు. తెలంగాణ నుండి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి గుండు సున్నా తెస్తారా అని నిప్పులు చెరిగారు. 8 మంది ఎంపీలు వెంటనే



రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి,బండి సంజయ్ మాటలే తప్ప చేతలో లేరని అన్నారు. పక్క రాష్ట్రాలకు నిధులు వరదల పోతుంటే తెలంగాణ ఎంపీలు, మంత్రులు ఉండి దున్నపోతు మీద వర్షం పడ్డట్టే చోద్యం చూస్తున్నారని వాపోయారు. విభజన హామీలైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమకు వెంటనే నిధులు కేటాయించేలా మోడీతో కొట్లాడి బిజెపి ఎంపీలు నిధులు తీసుకురాకపోతే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎంపీలను తెలంగాణ ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నరసింహా రావు, భీముడు,రమేష్, భీమ్లా, పిచ్చయ్య, నాగరాజు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**పెద్దపల్లి రూరల్ జూలై 24 అక్షర న్యూస్**

పెద్ద బొంకూర్ గ్రామ హై స్కూల్ లో విద్యను బోధించి బదిలీపై వెళుతున్న హిందీ టీచర్ హాఫీజ్, తెలుగు టీచర్ మంజుల గార్లకు శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికిన మిట్టపల్లి శ్రీనివాస్ .వారు పిల్లలకు అందించిన విద్య ను వీరు నేర్పిన ఉన్నత విలువలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింగం, వెంకటరమణ ,కళవెన రవి ముదిరాజ్, కల్వల తిరుపతి గౌడ్, మహ్మద్ మూస ,శంకర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు



## కుర్చపల్లిలో నూతన విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 24:**

మండలంలోని కుర్చపల్లి గ్రామంలో నూతన ఎన్పీడీసీఎల్ 33/11 కెవి సబ్-స్టేషన్ నిర్మాణం కోసం ఎన్పీడీసీఎల్ అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. గ్రామంలోని 116, 117 సర్వే నెంబర్ లో గల ఒక ఎకరం స్థలం లో విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మించడానికి రూ. 2.26 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని ఎన్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఇ టి.వేణుమాదవ్, ఎడిఇ మనోహర్ రెడ్డి, ఎఇ రాహుల్, తాజా మాజీ సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, తోటకూరి రమేష్, సురేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణలో ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 24:**

విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు మమేకమవ్వాలని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా అన్నారు. జనగామలోని నారాయణ పాఠశాలలో డీజీఎం రిజ్వానా ఆధ్వర్యంలో చిన్నారులు,తల్లిదండ్రులకు ఏకరూప దుస్తుల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫర్హానా మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులతోనే కాకుండా తల్లిదండ్రులతో కూడా చిన్నారులు మమేకమయ్యేలా చూడాలన్నారు. ఏకరూప దుస్తులతో తాము తల్లిదండ్రులు సమానమనే భావన చిన్నారుల్లో కలుగుతుందన్నారు. దీంతో వారు చదువుల్లోను, సమాజంలోనూ చురుకుగా ప్రవర్తిస్తారన్నారు. ఈ మహా యజ్ఞంలో తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి ఉమ్మడి బాధ్యత ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో ఈ కిడ్స్ కోఆర్డినేటర్ శిరీష, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలేఖ, ఏఓ నరసింహాచారి, ఉపాధ్యాయులు అనిత, మమత, స్వాతి పాల్గొన్నారు.

## మైనార్టిలకు స్వయం ఉపాధి కల్పించండి



**పెద్దపల్లి రూరల్ జూలై 24 అక్షరం న్యూస్**

జిల్లాలో ఉన్న మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని.. యజ్ఞ ఎన్ లైట్ సొసైటీ వ్యవస్థాపకుడు పల్లె శాంతిరాజ్ డిమాండ్ చేశారు. బుదవారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సబిత జిల్లా సమీకృత కార్యాలయానికి విచ్చేసిన నేపథ్యంలో.. క్రైస్తవ మైనారిటీ యువత స్వయం ఉపాధికి సంబంధించిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించి, సబ్సిడీ రుణాలను అందించాలని కోరుతూ శాంతిరాజ్, ఆమెకు వినతి పత్రం అందజేశారు. సంవత్సరాలు గడుస్తున్న.. స్వయం ఉపాధికి సంబంధించిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించడం లేదని శాంతి రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి మహమూద్, పాస్టర్స్ జాన్ సుందర్, మహిపాల్ రెడ్డి , డిలైట్, సొలోమోన్ రాజ్, అశోక్, కృపాకర్, రవిపాల్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి...

### తక్షణమే రైతులకు పంట సాయం కింద రైతు భరోసా అందించాలి...
### మేదరమెట్ల గిరిప్రసాద్ సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు...

**మహబూబాబాద్ /గార్ల /జులై 24/అక్షరం న్యూస్...**




ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ సన్న,చిన్న కారు రైతులకు రుణమాఫీ చేయాలని,వెంటనే రైతు భరోసా పంట సాయం అందించాలని సిపిఎం గార్ల మండల కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల గిరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాలు సకాలంలో రాక రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఎటువంటి పంటలు వేయాలో అర్థం కాని అయోమయ స్థితిలో ఉన్నారని,కొంతమంది రైతులు వేసిన పత్తి పంట మొలకెత్తక మరల రెండవసారి పత్తి విత్తనములు కొని వేయడం జరిగింది దానివల్ల రైతులకు ఖర్చు పెరిగి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులను అన్ని విధాలుగా ఆదుకొవాలని కోరారు.గత బిఆర్ఎస్ పాలన కంటే భిన్నంగా, వ్యవహరించాలని, రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.

# గృహహింస కేసు నమోదు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 24/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూరు గ్రా మానికి చెందిన గరిగె శ్రీకాంత్ కి బ్రాహ్మణ పల్లి కి చెందిన కృష్ణవేణి తో 3 నెలల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో క ట్నం ఇచ్చినప్పటికీ అదనపు కట్నం తేవా లని ప్రతిరోజు ఇంట్లో భార్యతో గొడవ పడు తూ వేధిస్తున్నాడు ఆయనతోపాటు కృష్ణ వేణి యొక్క అత్తమామలైన గోపాల్ మస వ్వలు కూడా కృష్ణవేణినీ అదనపు కట్నం తెమ్మని గొడవ పడడంతో కొన్ని రోజుల క్రి తం పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి నా ఫలితం లేకపోయింది, దీనితో ఆమె వి సిగు చెంది ఎల్లారెడ్డి పట్టణపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పట్టణ ఎస్ఐ బుజ్జ మ హేష్ వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వ హించారు అయినా కుటుంబ సభ్యులలో మార్పు రాకపోవడంతో చివరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు కృష్ణవేణి ఫిర్యాదు చే యగా పోలీసులు కేసునమోదుచేసి దర్యా ప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

# పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలి...


**ప్రభుత్వాలు మారిన మారని విద్యారంగం వ్యవస్థ...**
**రియంబర్స్మెంట్ ఫీజులు రాక అవస్థకు గురవుతున్న విద్యార్థులు...**
**కొన్ని కాలేజీలు విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజుల వసూళ్లు చేస్తున్న వైనం...**
**ఫీజు కట్టకపోతే సర్టిఫికెట్లను ఇచ్చేది లేదు...**
**ఫీజులు కట్టలేక చదువులకి మధ్యలోనే స్వస్తి చెబుతున్న విద్యార్థులు...**
**పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్...**





**మహబూబాబాద్ /గార్ల /జులై 24/అక్షరం న్యూస్...**

ప్రభుత్వాలు మారిన పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో అందించడం లేదు. 8 ఏళ్లుగా పేద వి ద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు సుమారు 8213.57 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఫీజు రియాబర్స్మెంట్ పై ఆశలు పెట్టుకుని ప్రైవేట్ కాలేజీలలో చేరుతున్న విద్యార్థులకు చుక్కే ధారవుతోంది. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు వారిని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. డిగ్రీ ఇంటర్ అయిపోయిన విద్యార్థులకు మొత్తం ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నాయి. ఈక్రమంలో ఫీజులు కట్టలేక కొందరు అర్ధాంతరంగా చదువు మానేస్తుంటే మరికొందరు అప్పులు చేసి ఎలాగో అలా కట్టేస్తున్నారు. బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అరకొర నిధులు టీచర్లకు సరిపోవడం లేదు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ కలసి ఎనిమి దేళ్లగా 8214.57 కోట్లు బకాయిలు ఉండటం వలన విద్యారంగం పట్ల ఈ ప్రభుత్వం మీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. సంవత్సరాల వారిగా చూస్తే 2018-19 సంవత్సరానికి (270)కోట్లు, 2019.20, (300) కోట్లు, 2020.21, (1,872) కోట్లు, 2021 22(2,150) కోట్లు 2022.23,(1,811) కో ట్లు, 2023.24.(1811)కోట్లు వరకు పెండింగ్ లో ఉన్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలల్లో రూపాయలు 8000 కోట్ల వరకు ఉన్నాయి. 2023 2024 లో నూతన ప్రభుత్వం విద్యారంగానికి రూ21877 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. అంటే అస్తవ్యస్త ఉన్న ప్రభుత్వ విద్యారంగానికి ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదు. అసలు కేటాయించిన నిధులలో ఎన్ని విడుదల చేస్తారన్నది ఒక సందేశమైతే వచ్చేయడాది ఫీజు రియంబర్స్మెంట్ సర్దుబాటు చేస్తారన్నది మరో సందేశం. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను మూడు నెలలకు ఒకసారి వాయిదాల పద్ధతిలో చెల్లించేలా గత ప్రభుత్వం మార్గదర్శకాలను తీసుకొచ్చింది. దాని ప్రకారం విద్య సంవత్సరం ప్రారంభంలో 25% మధ్యలో 50 శాతం చివర్లో 25% ఇస్తామని పేర్కొంది. కానీ ఈ విధానాన్ని పాటించడం లేదు. ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపులలో భాగంగా ఆయా కళాశాలలకు ప్రభుత్వం ఏడాది క్రితం నిర్దేశిత మొత్తాలతో టోకెన్లను జారీ చేసింది కానీ ఇంతవరకు ఈ కొత్త ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయలేదు ఫలితంగా రాష్ట్రంలో సుమారు 16 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో తాము కళాశాలలను నిర్వహించలేక పోతున్నామని యాజమాన్యాలు గగ్గోలు పెడుతున్నాయి. కొన్ని కాలేజీలు విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజులను వసూలు చేసుకుంటున్నారు. ఫీజు కట్టకపోతే సర్టిఫికెట్లను ఇచ్చేది లేదని చెబుతున్నాయి. దీంతో కొందరు విద్యార్థులు చదువులకి మధ్యలోనే స్వస్తి చెపుతున్నారు. ఫీజ్ రెగ్యులర్జీ కమిటీ ప్రతి మూడేళ్లకు ఒకసారి ప్రతి విద్యా కోర్సులతోపాటు ఇతర కోర్సులకు ఫీజు పెంచుతుంది కానీ ఈ సర్కారు మాత్రం ఆ మేరకు ఫీజు రియంబర్స్మెంట్ తోపాటు విద్యార్థులకు అందించే ఉపకార వేతనాలకు పెంచడం లేదు. విద్యరంగానికి 30% బడ్జెట్ను కేటాయించాలి పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు.



# రాష్ట్ర విద్యారంగం పట్ల కక్ష కట్టిన కేంద్ర ప్రభుత్వం

**-విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో నిధులు నిల్..**
**-విభజన హామీల ప్రకారం తెలంగాణకు రావాల్సిన విద్యాసంస్థలు గాలికి వదిలేసిన కేంద్ర ప్రభుత్వం..**
**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా..**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/జూలై 24 అక్షర న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యకు అధిక నిధులు కేటాయించకపోవడం దుర్మార్గపు చర్య అని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె ఫహీమ్ దాదా అన్నారు , దేశంలో యూనివర్సిటీలలో అభివృద్ధి చేయకుండా విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ దేశీయ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తెలంగాణ విభజన హామీల్లో ఉన్న విద్యా సంస్థలను కేటాయించకుండా తెలంగాణ పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతుందని అన్నారు. తెలంగాణకు సంబంధించి విభజన హామీల్లో ఉన్న ట్రిబుల్ ఐటీ, జిల్లాకు ఒక నవోదయ పాఠశాల జిల్లాకు ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం, గిరిజన యూనివర్సిటీలకి నిధులు కేటాయించకుండా బిజెపి ప్రభుత్వం తెలంగాణ విద్యారంగంపై తన కుట్రను వెల్లడించిందని, రాష్ట్రంలో విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ ఫెలోషిప్స్ ఇవ్వకుండా కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది, కేంద్ర ప్రభుత్వం విద్యకు పది శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2 నుండి 3 శాతం వరకే కేటాయించి విద్యా పట్ల నిర్లక్ష్యం వహించడం దుర్మార్గం చర్య అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,

## బదిలీపై వెళ్తున్న తాసిల్దారుకు ఇంచార్జి తాసిల్దార్ కు సన్మానం




**జఫర్ గడ్, జులై24, అక్షరంన్యూస్ :**

బదిలీపై వెళ్తున్న తాసిల్దార్ ఆంజనేయులు,జఫర్గడ్ ఇంచార్జ్ తాసిల్దార్ హరిప్రసాద్ ను బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య,సిపిఎం నాయకులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**అభివృద్ధి పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలి**
**పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలి**
**రామగుండం నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, తదితర అంశాల పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**







**జ్యోతి నగర్ జులై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగర సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు.రామగుండంలో మల్కాపూర్ శివారులో గల స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కలెక్టర్ సందర్శించారు. రామగుండం నగరం పరిసర గ్రామాలలో సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేసిన తరువాత, వ్యర్థాలను ఇక్కడికి తరలించి ట్రీట్ చేయాలని, ఎఫ్.ఎస్.టి.పి ను మహిళా సంఘాల ద్వారా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పురపాలక కార్యాలయంలో నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, తదితర అంశాల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా రామగుండం నగరానికి మంజూరు చేసిన 100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనుల వివరాలు, అమృత్ 2 పథకం క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, వన మహోత్సవం కింద మొక్కల పెంపకం, పెండింగ్ పన్ను వసూలు వివరాలు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టి.యూ.ఎఫ్.ఐ.డి.సి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల టెండర్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పనులు త్వరగా గ్రౌండ్ చేయాలని అన్నారు. జంక్షన్ల అభివృద్ధి , సిసి రోడ్లు, బీటీ రోడ్లు, స్టోర్మ్ ,వాటర్ డ్రైయిన్స్ , మీడియన్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ, త్రాగు నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు, తదితర పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. రామగుండం నగరంలో గోశాల వెనుక వైపు 4 కోట్లతో చేపట్టే ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుకు తుది ప్రణాళికలను రూపొందించాలని అన్నారు.అమృత్ 2 పథకం కింద 255 కోట్లకు పైగా నిధులతో నగరంలో చేపట్టనున్న ఎస్.టి.పీ నిర్మాణ పనుల పురోగతి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ , పనులు వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు.రామగుండం నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, శానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.రామగుండం పురపాలక సంఘంలో ఆస్తి పన్ను , నీటి బిల్లులు, ఇతర ఆదాయ మార్గాల్లో వసూలు చేయాల్సిన బిల్లులు త్వరగా వసూలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద రామగుండం నగరంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద నగరంలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల ద్వారా వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం గోదావరిఖని ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, ఇంజనీరింగ్ వింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ ఆర్ఐలు, ఈఈ ఆర్ %డ%బీ, డీఈ జాఫర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జావిద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు కురవాలని భూపతి నగర్‌లో పోచమ్మ బోనాల "పండగ"

**-పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 24 (అక్షరం న్యూస్):**

ఆషాడ మాసం సందర్భంగా సిరిసిల్ల పట్టణం మున్సిపల్ పరిధిలోని పదవ వార్డ్ భూపతి నగర్ లో సకాలంలో వర్షాలు కురవాలని కుల సంఘ పెద్దల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ వార్డు బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ భూపతి నగర్ లో కుల సంఘాల పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సకాలంలో వర్షాలు కురవాలని రైతులకు సమృద్ధిగా పాడి పంటలు పండాలని చేనేత కార్మికులు వస్త్ర పరిశ్రమల వ్యాపారాలు సజావుగా సాగాలని దీనితో రైతులు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తూ పోచమ్మ బోనాలతో డప్పు చప్పులతో బైండ్లోల్ల తో గ్రామ దేవతలకు జలాభిషేకం చేసి పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మహిళలు, యువకులు, చిన్నారులు, కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం.

**సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తోట.**

**ములుగు/నూగూరు వెంకటాపురం/జూలై 24/అక్షరం న్యూస్:-**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ములుగు జిల్లా సిపిఐ కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు అన్నారు.బుధవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వరంగల్ కేంద్రంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కుపరిశ్రమ,ములుగులో గిరిజన యూనివర్సి టీకి నిధులు కేటాయించక పోవడం అన్యాయ మన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి పార్టీకి చెందిన కేంద్ర మంత్రులు ఎంపీలు తెలంగాణ రాష్ట్రానికి నిధులను రాబట్టడంలో పూర్తి వైఫల్యం చెందారని విమర్శించారు.ఎన్నిక లప్పుడు హామీలను గుప్పించి ఎన్నికలు ముగి సిన తర్వాత ఆయా రాష్ట్రాలకు మొండి చేయి చూపించి ద్వంద వైఖరిని ప్రదర్శించడంలో బిజెపి పార్టీకి ఏ పార్టీ సాటిరాదన్నారు.ఎన్డీఏ కూటమిలో బిజెపితో రాజకీయ అవసరాలు కలిగిన రాష్ట్రాలకు నిధులను కేటాయించి,ప్రతి పక్ష పార్టీల రాష్ట్రాలకు కేటాయించక పోవడం దుర్మార్గమన్నారు.కూటమిలో ప్రాతినిధ్యం వహి స్తున్న రాష్ట్రాలకు,ప్రతిపక్ష పార్టీల రాష్ట్రాలకు మధ్య వ్యత్యాసం చూపడం సరికాదని హితవు పలికారు.రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబట్ట డంలో విఫలం చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,ఎంపీలు రాజీనామా చేయా లని డిమాండ్ చేశారు.రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబ ట్టేందుకు పార్టీ శ్రేణులు నిరసనలు తెలపా లని పిలుపునిచ్చారు.



# బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి

**చూపెట్టిన కేంద్ర ప్రభుత్వం ...**
**కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్**



**ఖమ్మం/తల్లాడ జూలై 24 (అక్షరంన్యూస్)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపెట్టారని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల యువజన అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ పై ఆయన బుధవారం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. సామాన్య ప్రజలకు కనీసం వసతులకు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. తెలుగు రాష్ట్రాలకు నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం, ఒక రాష్ట్రానికి కేటాయించి, మరొక రాష్ట్రానికి రిక్తహస్తం చూపడం దారుణమన్నారు. బిజెపి నాయకులు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై నోరు మెదపాలని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే తన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని కిరణ్ హెచ్చరించారు.

# కేంద్ర బడ్జెట్ పై భగ్గుమన్న సిపిఐ



### తెలంగాణ బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ బడ్జెట్ ప్రతులను కాల్చేసిన సిపిఐ నాయకులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 24(అక్షరం న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్ సభ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపించిందని, తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం అన్యాయం చేసిందని సిపిఐ నాయకులు ఆరోపించారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ బిజెపి ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.15 వేల కోట్లు, బీహార్ రాష్ట్రానికి రూ.26 వేల కోట్లు కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. విభజన చట్టంలో ఉన్న ఏ అంశానికి నిధులు కేటాయించలేదని, తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు గెలిచిన తెలంగాణకు బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందని, కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని బడ్జెట్ ను సవరించి విభజన హామీలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కోరిన అంశాలకు అనుగుణంగా కేటాయింపులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగల రామచంద్ర రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆదరి రమేష్, మండల అధ్యక్షులు కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, సిపిఐ నాయకులు బోడ బాలరాజు, ఉల్లాల స్వామి, మారుపాటి వినోద్, గడ్డం సంతు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..

### టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు



**ఖమ్మం/ వైరా జూలై 24 (అక్షరంన్యూస్)**

వైరా:కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగా రావు అన్నారు.తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న 4 గురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని, ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు.

## తల్లి పై కొడుకు దాడి కేసు నమోదు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 24/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల భగీరత కు ఇద్దరు కుమారులు ఆమె పెద్ద కుమారుడైన ఎర్రోళ్ల జైపాల్ గత కొన్ని రోజు ల నుండి మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా ప్రతిరోజు తాగుతూ ఇంట్లో గొడవ పడుతుండేవాడు, రోజులాగే బుధ వారం జైపాల్ అతిగా మద్యం తాగి ఇంటికి వచ్చి పొలంలో పనిచేద్దాం అని జయపాల్ తండ్రి సంజీవులు అనడంతో మద్యం మ త్తులో ఉన్న ఆయన ఇంట్లో ఉన్న తన అ మ్మను అకారణంగా ఇష్టం ఉన్న ట్టు తిట్టి ఇంట్లో ఉన్న బండపై కొట్టి గాయపరచగా తల్లి ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టే షన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

# తల్లాడ బస్టాండ్ ప్రాంగణంలో గుంతలకు మరమ్మత్తులు..

### అక్షరం న్యూస్ కు స్పందించిన ఆర్టీసీ అధికారులు..







**ఖమ్మం/ తల్లాడ జూలై 24 (అక్షరంన్యూస్)**

తల్లాడ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. తల్లాడ బస్టాండ్ అధ్వానంగా మారిందని ఇటీవల అక్షరం న్యూస్ దినపత్రికలో ఓ కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ వార్తకు స్పందించిన ఆర్టీసీ అధికారులు తల్లాడ బస్టాండ్ ప్రాంగణానికి మరమ్మతులు చేసేందుకు సిద్ధమయ్యారు. ప్రాంగణంలో గుంతల పడటంతో వాటిని మట్టి పోసి పూడ్చారు. అదేవిధంగా వర్షానికి కురిసిన నీరు బయటికి వెళ్లే విధంగా చుట్టూ సైడ్ కాలువ తీయించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఇంజనీర్ సెక్షన్ ఆఫీసర్ షేక్. రహీం ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు తెరపిచ్చిన తర్వాత గుంతల్లో సీసీ రోడ్డు పోస్తామని తెలిపారు. అదేవిధంగా డ్రెన్ కూడా వచ్చే విధంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బస్టాండ్ లోకి ప్రయాణికులు రావడం కోసం ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి పలు సమస్యలను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. బస్టాండ్ వెనుక ప్రాంతంలో శివాలయం నుండి వచ్చే ప్రజలు బస్టాండ్ లోకి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని,




ప్రహరీ గోడ వద్ద పెద్ద గుంత ఉండటంతో ద్విచక్ర వాహనాలు, ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనికి స్పందించిన ఆర్టీసీ అధికారులు వాటిని కూడా మరమ్మతులు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధూపాటి నాగరాజు, కందికొండ నర్సిరెడ్డి, రాము, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి జ్ఞాపకార్థం తాగునీరు అందించడం అభినందనీయం..

### ఉచిత తాగునీరు ట్యాంకర్ ను ప్రారంభించిన ఎస్సై కొండలరావు..







**ఖమ్మం/ తల్లాడ జూలై 24 (అక్షరంన్యూస్)**

ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రజలకు నీరు సౌకర్యార్థం ఉచిత ట్యాంకర్ ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చటం అభినందనీయమని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన దగ్గుల కృష్ణవేణి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు దగ్గుల అప్పిరెడ్డి, లక్ష్మి కుమారి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ట్యాంక్ సేవలను ఎస్సై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివాహ శుభకార్యములకు తల్లాడ ప్రజలు ఈ వాటర్ ట్యాంక్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతి రెడ్డి. దగ్గుల శ్రీనివాసరెడ్డి, అప్పి రెడ్డి, శివారెడ్డి, నర్సిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, అమూల్య , కాంతారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భద్రారెడ్డి, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, రేగళ్ల పుల్లారెడ్డి, వజ్రాల వెంకటసుబ్బమ్మ, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకు అదిరే ప్యాకేజీ, తెలంగాణకు మొండి చేయి...

### ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు...

**మహబూబాబాద్ /గార్ల /జులై 24/అక్షరం న్యూస్...**

కేంద్ర బడ్జెట్ 2024-25 లో ఆంధ్ర రాష్ట్రానికి అదిరే ప్యాకేజీ ఇచ్చి,తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించి తీరని అన్యాయం చేసిందని పార్లమెంట్ లో ప్రవేశపెట్టినబడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర ఊసేలేదని అన్నారు. తెలంగాణకు కేటాయింపుల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీల ఎలాంటి కేటాయింపులు లేవని

బడ్జెట్ లో తెలంగాణ విభజన హామీల ప్రస్తావన లేకపోవడం బాధాకరం అన్నారు.

గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తి పొలిటికల్ బడ్జెట్ అన్నారు. ఎంపీలు బీజేపీకి మద్దతిస్తున్నందుకే ఆంధ్రప్రదేశ్,బీహార రాష్ట్రాలకు నిధులు వరద పారించారన్నారు. బయ్యారం ఉక్కు మన హక్కు అని అనేక పోరాటాలు చేసినప్పటికీ ఈ బడ్జెట్లో బయ్యారం ఉక్కు కర్మాగారం గురించి ఊసే ఎత్తలేదని, గత యూపీఏ ప్రభుత్వం లో కేంద్ర మంత్రిగా చేసిన బలరాం నాయక్ ఆధ్వర్యంలో బయ్యారం గుట్టను పరిశీలించి సమీక్షలు జరిపి బయ్యారం ఉక్కు పరిశ్రమ విభజన చట్టంలో పొందుపరచడం జరిగిందని, ఆ తరువాత జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని,ఎన్డీఏ ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై మొదటినుండి సాకులు చెపుతూ ఇప్పటికీ కాలం గడుపుతూ వస్తుందన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై బడ్జెట్ సవరణ చేసే దిశగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఎంపీ బలరాం నాయక్ లు అసెంబ్లీలో పార్లమెంటులో తమ వాదనలతో కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తారని అన్నారు. భారతీయ జనతా పార్టీకి 8 మంది ఎంపీలను గెలిపించిన తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినందుకు రాబోయే సంస్థాగత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.



# వర్షానికి ధ్వంసమైన బస్టాండ్ ప్రాంగణానికి మరమ్మతులు ..

### గుంతలకు సిసిరోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరిన దగ్గుల నాగిరెడ్డి

ఖమ్మం/ తల్లాడ జూలై 24 (అక్షరంన్యూస్)



తల్లాడ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. బుధవారం ఆర్టీసీ అధికారులు తల్లాడ బస్టాండ్ ప్రాంగణానికి మరమ్మతులు చేసేందుకు సిద్ధమయ్యారు. ప్రాంగణంలో గుంతల పడటంతో వాటిని మట్టి పోసి పూడ్చారు. అదేవిధంగా వర్షానికి కురిసిన నీరు బయటికి వెళ్లే విధంగా చుట్టూ సైడ్ కాలువ తీయించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఇంజనీర్ సెక్షన్ ఆఫీసర్ షేక్. రహీం ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు తెరపిచ్చిన తర్వాత గుంతల్లో సీసీ రోడ్డు పోస్తామని తెలిపారు. అదేవిధంగా డ్రైన్ కూడా వచ్చే విధంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బస్టాండ్ లోకి ప్రయాణికులు రావడం కోసం ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి పలు సమస్యలను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. బస్టాండ్ వెనుక ప్రాంతంలో శివాలయం నుండి వచ్చే ప్రజలు బస్టాండ్ లోకి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని, ప్రహరీ గోడ వద్ద పెద్ద గుంత ఉండటంతో ద్విచక్ర వాహనాలు, ప్రజలు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనికి స్పందించిన ఆర్టీసీ అధికారులు వాటిని కూడా మరమ్మతులు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధూపాటి నాగరాజు, కందికొండ నర్సిరెడ్డి, రాము, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ వితరణ..

**ఖమ్మం/వైరా జూలై 24 (అక్షరంన్యూస్)**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో లయన్ సిహెచ్ మురళీ సతీమణీ సిహెచ్ జ్యోతి పుట్టినరోజు సందర్భంగా వైరా బ్రహ్మణపల్లి కి చెందిన మస్తాన్ బీ కి కుట్టు మిషన్ అందించారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ కుట్టు మిషన్ అందించటం ద్వారా మహిళలకు జీవనుపాది కలుగుతుంది అని తెలిపారు. ఈకార్యక్రమములో జిఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు,డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, వైస్ ప్రసిడెంట్ గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరురామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్ ఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్) జూలై 24:**
రఘునాథపల్లి గ్రామ పంచాయతీలో గత పాలకవర్గం నిధుల దుర్వినియోగంతో పాటు పలు అవకతవకలకు పాల్పడినట్లు, వాటిపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాదర్బార్ లో కొందరు గ్రామస్తులుఫిర్యాదు చేశారు. ఈ మేరకు రఘునాథపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ఫిర్యాదులను పరిశీలించారు. కార్యక్రమంలో డిఎల్పీవో పార్ధసారథి, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ పురం యుగేందర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి రాజేందర్, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ సేవలను వినియోగించుకోని ప్రయోజనం పొందాలి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 24:**
ఇండియన్ పోస్టల్ డిపార్ట్మెంట్ అందించే వివిధ రకాల స్కీంలను ప్రజలందరూ వినియోగించ కోని ప్రయోజనం పొందాలని జనగామ ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రవి అన్నారు.మండలంలోని మం డేలగూడెం గ్రామంలో బుధవారం జరిగిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమానికి స్థానిక బ్రాంచి పోస్టుమాస్టర్ నవానట్ అధ్యక్షతవహించగా సిహెచ్.రవి హాజరై మాట్లాడుతూ మహిళలు, చిన్నారులతో పాటు అన్ని వర్గాలకు చెందిన వారికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా అందించే పొదుపు, భీమా పథకాలను, ఐపీపీబీ బ్యాంకింగ్ ద్వారా అందించే సేవలను ప్రజలు వినియోగించకోని లబ్ది పొందాలని కోరారు. కార్యక్రమంలో పోస్టుపేమెంటు మేనేజర్లు జైల్సింగ్, రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, చీమలపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 24/అక్ష రం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారా వు జన్మదినాన్ని పురస్కరించుకుని ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో బుధవారం బీఆర్ ఎస్ నాయ కులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుప త్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన పదిసంవత్సరాలలో ఇతర రాష్ట్రాలకంటే ఎంతో అభివృద్ధి చెం దిందని దానికి అప్పటి రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పాత్ర కృ షి ఎంతో వుందని కొనియాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి ప్రతిప క్ష పార్టీలను విమర్శిస్తూ కాలయాపన చే స్తుందని ఆరోపించారుఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆధిమూలం స తీష్ యువ నాయకులు అట్కరి బబ్లూ ద యాకర్ పటేల్,బర్కత్ ఖాన్,మునిసిపల్ కౌన్సిలర్స్ అల్లం శ్రీనివాస్,పోచయ్య కామా రెడ్డి జిల్లా రేషన్ డీలర్ల మాజీ అధ్యక్షుడు నాగం సురేందర్, సొసైటీ సభ్యులు దేవదా స్ నాగరాజు, భూపాల్, మాజీ సర్పంచ్ స త్యం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 24 :**
రఘునాథపల్లి మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణి చేసి కెటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జనగాం జిల్లా వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మూసిపట్ల విజయ్, బానాజీపేట మాజీ సర్పంచ్ గైనీ శ్రీనివాసు, మండల సీనియర్ నాయకులు గూడ కిరణ్, జిల్లా మార్కెట్ మాజీ డైరెక్టర్ శివరాత్రి రాజు, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, యాకయ్య, సురేష్, రఘు,రాజు, బాలరాజు, శ్రీను, రోహిత్, పార్టి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



# హైదరాబాద్ ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనుడు మాజీ మంత్రి కేటీఆర్

### స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఎమ్మెల్యే పార్టీ మారడం అభ్యంతరకరం
### బీఆర్ ఎస్ నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి








**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 24/ అక్షరం న్యూస్ :**
రాజకీయాల్లోకి వచ్చిన అనతికాలంలోనే తనకంటూ ప్రత్యేకతను చాటుకొని ప్రజల మనసు గెలిచిన నాయకుడు మాజీ మంత్రి కేటీఆర్ అని పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకురాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాల వివక్ష నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి, దేశానికే స్ఫూర్తి నిచ్చేలా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ బాటలో కేటీ ఆర్ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో అలుపెరగని కృషి చేశారని ప్రశంసించారు. నవశకానికి నాంది పలికి, నవ తరానికి మార్గదర్శకంగా నిలిచిన నాయకుడు కేటీఆర్ అని పునరుద్ఘాటించారు. మాజీ సిఎం కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వాదంతో మరింత ముందుకు వెళ్దామని, ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త నాయకులను కలుపుకొని బస్తీలలో తిరిగి పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డీ,
సీతారాం ధూళిపాళ, డాక్టర్ కర్నాటి శ్రీనివాస్, కౌన్సిలర్లు వసంత్ రావ్ చౌహాన్, ఆలస్యం నవీన్ కుమార్, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రానాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, కీర్తిలతా గౌడ్, విజయలక్ష్మి, శ్రీకాంత్, షేక్ ఆరిప్, రామ సుబ్బారెడ్డి, సురేఖ, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మార్పులు ..

ఇటీవల బీఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో పలువురు ఎమ్మెల్యేలు చేరడం పట్ల పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. కొంత మంది తమ స్వార్థం కోసమే టిఆర్ఎస్ పార్టీని వీడుతున్నారని ఆరోపించారు. ఎవరి అవసరాల కోసం పార్టీని వదిలివెళ్లారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఏం చేస్తారో చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఏం చేస్తారో స్పష్టమైన హామీ ఇవ్వాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కేసిఆర్, కేటీఆర్ ఏం తక్కువ చేశారని, పార్టీ వీడి వెళ్లాల్సి అవసరం ఏముందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి వస్తేనే మోదీతోని కొట్లాడేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పడంతోనే తెలంగాణకు కేసిఆర్ అవసరం ఎంతైనా ఉందన్నారు. కేసిఆర్ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజేంద్రనగర్ టిఆర్ఎస్ కార్యకర్తలకు నేను ఉన్నానంటూ భరోసానిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీలో ఎందుకోసం చేరారు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లచ్చిరెడ్డి, దశరథ్ నాయక్..





**ఖమ్మం/తల్లాడ జులై 24 ( అక్షరంన్యూస్ ):**
తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామపంచాయతీలో సత్తుపల్లి శాసనసభ్యురాలు. డాక్టర్. మట్టా రాగమాయి దయానంద్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు. పగడాల లచ్చిరెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి మురళీకృష్ణ. తాటి.అప్పారావు, దేవరపల్లి గణేష్. ఈలప్రోలు బసవయ్య, ఈలప్రోలు. భాస్కర్. భూక్య. వెంకటేశ్వరావు.మడిపల్లి బాబు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్‌పో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 24/ అక్షరం న్యూస్ :**
సమాజ అభివృద్ధిలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమైందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మణికొండ మండలంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఈ నెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎక్స్‌పో వాల్ పేపర్ ఆవిష్కరణను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు నూతనంగా వచ్చే మెలకువలు తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి, ప్రెసిడెంట్ ఎం. రాజు, ఉపాధ్యక్షులు విజయ భాస్కర్, శ్రావణ్, కుమార్,
మణికొండ ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆహ్వానించారు.



## ఆషాడ మాసం సందర్భంగా రాజీవ్ నగర్ లో పోచమ్మ “బోనాల” పండుగ

### -పాల్గొన్న స్థానిక కౌన్సిలర్, మాజీ ఎంపీటీసీ



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 24 (అక్షరం న్యూస్):**
సకాలంలో వర్షాలు కురవాలని సిరిసిల్ల పట్టణం రాజీవ్ నగర్ 24 వ వార్డు కౌన్సిలర్ బుర్ర లక్ష్మి శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుర్ర లక్ష్మి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవాలని రైతులు సమృద్ధిగా పంటలు పండించాలని నేత కార్మికులకు చేతి నిండా పని దొరకాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాజీవ్ నగర్ లో డప్పు చప్పులతో మ్యక పోతులతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్ర లక్ష్మితో పాటు మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్ గౌడ్, వంతడుపుల రాము, నరేష్, గౌతమ్, అజయ్, రాము, కుమార్, మల్లేశం, గ్రామ ప్రజలు, యువతి, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన కార్పొరేటర్ సాగర్‌గౌడ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 24/ అక్షరం న్యూస్ :**
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విధాతలు ఉపాధ్యాయులు అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ సాగర్‌గౌడ్ అన్నారు. ఎంపీ యుపిఎస్ బండ్లగూడ వికర్ సెక్షన్ పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా పాఠశాలలో పని చేసి పదోన్నతులు పొంది బదిలీలలో ఇతర పాఠశాలలకు వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కిష్టయ్య, ఎం.పార్వతి దేవి, బీ.నర్సింలు, ఎన్ సంజీవ, ఎమ్.ప్రియరంజనిలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మ ఆట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా స్థానిక పాఠశాలకు చేసినటువంటి సేవలు వెలకట్టలేనివన్నారు. పాఠశాల విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణతో మెలిగి మీకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి ఉపాధ్యాయులను ఎల్లవేళలా గుర్తు పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో మీరందరూ మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 24/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా గురువారం పలు అ భివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు కార్పోరేషన్ నాయకులు అంతారం నరేష్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో గురువారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపనల నేపథ్యంలో ఎమ్మెల్యే రానున్నారని వివరించారు. కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వన మహోత్సవంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి : మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 24/ అక్షరం న్యూస్ :**
వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ వికాస్ నగర్ కాలనీలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి వన మహోత్సవం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**కోహెడ/సిద్దిపేట,జూలై 24(అక్షరం న్యూస్)**
కోహెడ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలోని బుధవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలను పోచమ్మ ఆలయాల చుట్టూ ఊరేగించారు. కోళ్లు, గొర్రెలను అమ్మవారికి బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలొచ్చారు. కార్యక్రమంలో గ్రామ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు కొక్కుల రమేష్ పాల్గొన్నారు. భూమయ్య మల్లికార్జున్ సురేష్ నరేష్ బాలరాజు శ్రీను బాబురాజు శంకర్ భాస్కర్ రాజు సంతోష్ శ్రీపాల్ నవీన్ చింటూ చిన్న పెద్ద పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరంక్షించాలి : కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 24/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో వార్డులో వృక్షసంపద పెంపుకు అన్ని విధాలా శ్రమిస్తున్నామని కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం వార్డు పరిధిలోని శివ సాయినగర్ కాలనీలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని వాటిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మొక్కలు పెరిగి వృద్ధి చెందుతాయన్నారు. మనకు పాడిపంటలు సమృద్ధిగా ఉంటాయి కావున ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ, సాగర్, సిబ్బంది రామాంజనేయులు, యోగేశ్వర్, అరుణ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జులై24(అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు48 వ జన్మదిన%శీ% సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టేస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఇది ప్రజా బడ్జెట్ కాదు. రాజకీయ బడ్జెట్

**బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయం పట్ల కేంద్ర మంత్రులు, ఎంపీలు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

**కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్షతను ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 24/ అక్షరం న్యూస్ :**
కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి, భద్రాచలం ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం విధానాలను ఖండిస్తూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని. తెలంగాణతోపాటు భద్రాచలం ప్రాంతానికి కూడా తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.ఇది ప్రజా బడ్జెట్ కాదని, రాజకీయ బడ్జెట్ గా ఉందని విమర్శించారు. ఈ బడ్జెట్ దేశం మొత్తం కాకుండా బిజెపి ప్రభుత్వాన్ని కాపాడే నితీష్ కుమార్, చంద్రబాబు బడ్జెట్ గా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం అమలు వంశంలో తెలంగాణ మాట కూడా ఎత్తకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించటం దారుణమని అన్నారు. రైల్వే కారిడార్, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇతర అంశాలపై కేంద్ర బడ్జెట్లో మాట్లాడకపోవడం తెలంగాణ పట్ల బీజేపీకి ఉన్న తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యక్తమైందని విమర్శించారు. నిత్యం రాముని జపం చేసే బిజెపి కేంద్ర బడ్జెట్లో దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే లైన్ నిర్మాణం, ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపాలనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను కేంద్ర బిజెపి విస్మరించిందని ఈ ప్రాంతం పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ నుండి ఎన్నికైన కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు సాధించడంలో విఫలం చెందారని తెలంగాణ ప్రజలకు వారు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. విద్యా ,వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలకు సరియైన కేటాయింపులు చేయకుండా కేవలం కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగించేలా ఈ బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి, సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ , పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు వై వెంకట రామారావు నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, ఎన్ నాగరాజు, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్ , గుడిపల్లి లక్ష్మణ్,బూర్గంపాడు పార్టీ మండల కార్యదర్శి భత్తుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బి జె ఎల్ పి దాసు, అజయ్ కుమార్, డి .రామకృష్ణ, కనక శ్రీ, రాధా, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు భరోసా ఇవ్వని కేంద్ర బడ్జెట్

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్**



**ములుగు ప్రతినిధి/జులై 24/అక్షరం న్యూస్:-**
మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,యువతకు ఉద్యోగ,ఉపాధి అవ కాశాల కల్పన గురించి మాట్లాడకుండా..నిరు ద్యోగ యువకులను,విద్యార్థులను,రాష్ట్రాన్ని మోసగించిదని డివైఎఫ్ఐ కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు.గోవిందరావుపేట మండల కేంద్రంలో శాఖ జిల్లా అధ్యక్షులు బొచ్చు సంజీవ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావే శంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమ స్యలను పరిష్కరించడంలో బడ్జెట్ విఫల మైం దని అన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఏటారెండుకోట్ల ఉద్యో గాల హామీని అమలు చేయకుండా విస్మరించిం దని విమర్శించారు.నిరుద్యోగ సమస్యను ఎదు ర్కోవడానికి వ్యవసాయేతర రంగంలో ఏటా దాదాపు 78.51 లక్షల ఉద్యోగాలను సృష్టించా ల్సిన అవసరం ఉందని ఆర్థిక సర్వే నివేదికలో వెల్లడించిందన్నారు.అగ్రశ్రేణి కంపెనీల్లో ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పిస్తే నిరుద్యోగ సమస్య సమసిపోతుందని ప్రతిపాదించడం సమస్యకు పరిష్కారం కాదన్నారు.దేశంలో విద్యావంతులైన నిరుద్యోగ యువత ఇంటర్న్‌షిప్ అవకాశాలకు నోచుకోవడం లేదన్నారు.పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి పెట్టడం, తూద్వారా ఉపాధి అవకాశాలను సృష్టిం చడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వ శాఖ ల్లోని ఖాళీలను భర్తీ చేసి సమస్యను పరిష్క రించకుండా తప్పుడు వాగ్దానాలతో కాలయా పన చేస్తోందని విమర్శించారు.బీజేపీ మిత్రప క్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు వివిధ పథకాల ద్వారా భారీగా నిధులు కేటాయించి ప్రతిపక్ష పార్టీలైన ఎన్డియేతర కూటమి పాలన లోని రాష్ట్రాల ప్రజలకు పూర్తి అన్యాయం చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్ర విభజన హామీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటా యించ కుండా రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిం దని విమర్శించారు.కార్యక్రమంలో జిల్లా నాయ కులు కృష్ణ బాబు,చంద్రశేఖర్, రాహుల్,ప్రవీణ్, అరుణ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూన్ 24 (అక్షర న్యూస్)**
గంభీరావుపేట మండలం ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై కక్ష చూపించారు అన్ని రూపాల్లో నిరసన తెలియజేస్తాం కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు తెలంగాణ పట్ల పూర్తి వివక్షను ప్రదర్శించారు.కక్ష పూరితంగా వ్యవహరించారు.బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు.ఈ రకంగా కక్ష పూరితంగా వ్యవహరించడం చరిత్రలో ఎప్పుడూ జరగలేదు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్రంగా ఖండిస్తున్నాం.వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని కేంద్రం భావిస్తున్నట్టు తాజా వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. తెలంగాణ అభివృద్ధికి నిధులు వివక్ష లేని,వివాదాలు లేని,కేంద్రం,రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కలిగి అభివృద్ధికి సహకరించాలి కానీ బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారు.ఇతర రాష్ట్రాల కేటాయింపులపై తమకెలాంటి అభ్యంతరాలు లేవు.విభజన చట్టంలో పొందుపరిచిన మేరకు ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించినప్పుడు అదే చట్టంలో పేర్కొన్న తెలంగాణ అంశాలపై ఎందుకు వివక్ష చూపించారు.ఎందుకు నిధులు కేటాయించలేదు తెలంగాణకు ప్రధానంగా బయ్యారం ఉక్కు కర్మాగారం,కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ,గిరిజన యూనివర్సిటీకి నిధులు,ఐఐఎం ఏర్పాటు,మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్‌కు నిధులు,రీజినల్ రింగ్ రోడ్డు,పక్కనే ఒక మెట్రో విస్తరణ,పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు,వరంగల్ ఎయిర్‌పోర్ట్,మరుగున పడిన ఐటీఐఆర్ ప్రాజెక్టు పునరుద్ధరణ,రైతులకు ప్రత్యేక కార్యాచరణ,వైద్య ఆరోగ్యం,విద్య,ఉపాధి కల్పనలో తెలంగాణకు ఎందుకింత వివక్ష
రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు స్పందించాలని అన్నారు. ఈ వైఖరి ఏమాత్రం సమంజసం కాదు.మా నిరసనను కేంద్రానికి తెలియజేస్తాం అని ఒక ప్రకటనలో తెలియజేశారు



## పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు

**-ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన సిరిసిల్ల పోలీసులు**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 24 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణములోని అంబికా నగర్ లో రహస్యంగా పేకాట ఆడుతున్నారని పక్క సమాచారంతో బుధవారము రోజున రాత్రి సమయంలో పేకాట స్థావరాలపై దాడి చేసి పేకాట ఆడుతున్న వెంకటేశం, రోకండ్ల జలంధర్, సలేంద్రి రాజశేఖర్, రాపెల్లి అజయ్, జూపల్లి చంద్రశేఖర్, వేముల ప్రవీణ్, కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన సూర వెంకటేష్ లను ఏడుగురుని అదుపులోకి తీసుకొని వారి నుండి 9500 రూపాయలు నగదు, 7 మొబైల్ ఫోన్స్, రెండు ద్విచక్ర వాహనాలు, ప్లేయింగ్ కార్డ్స్ తీసుకొని కేసు నమోదు చేశామని సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సులభముగా సంపాదన కొరకు కొంతమంది అసాంఘిక కార్యక్రమాలకు అలవాటుపడి ఈ విధంగా చెడు వ్యసనాలకు బానిసలై చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతు కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారాని అన్నారు. మీ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నవి తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ కు లేదా డయల్100 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య



**రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్ /జులై - 24(అక్షరం న్యూస్ )**
వరకట్నం వేధింపులు భరించలేక ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ముస్తాబాద్ పోలీసస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయిముస్తాబాద్ మండలం వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన ఎనగంట రేఖ (26)తన భర్త ఎనగంట ఆంజనేయులు యొక్క వరకట్నం వేధింపులు తాళలేక, ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరివేసుకొని మృతి చెందిది అని తెలిపారు మృతురాలికి కొడుకు సాత్విక్, కూతురు హారిక లు ఉన్నారు. మృతురాలి బంధువు శాంతవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టినట్లు ఒక ప్రకటన లో తెలిపారు

## గోదావరి వరద ముంపు నుండి ఏ.ఎం.సీ కాలనీ ని రక్షించాలి

**సిపిఎం విజ్ఞప్తి**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 24/ అక్షరం న్యూస్ :**
గోదావరి వరద ముంపు నుండి ఏఎంసీ కాలనీ ని రక్షించాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈరోజు ఏఎంసీ కాలనీలోకి చేరిన వరద ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ కరకట్ట స్లుఈస్ లు లీక్ అవ్వడంతో వచ్చిన వరద, పట్టణంలో నుండి వస్తున్న వర్షపు నీటి వరద కారణంగా ఏఎంసీ కాలనీ శివారు కుటుంబాల వద్దకు వరద నీరు చేరిందని అన్నారు. ఇంకా వర్షాలు పడినా,గోదావరి పెరిగినా కాలనీ ముంపు గురయ్యే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు స్పందించి ముంపుకు గురి కాకుండా తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా కాలనీ చుట్టూ వరద నీరు చేరి ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. కరకట్ట స్లోయిస్ లీకు ద్వారా వస్తున్న వరదను మోటార్ల ద్వారా తోడి కాలనీ ముంపుకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే ఏ.ఎం. సి కాలనీలో అంటురోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లాలని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు పుస్తెల జ్యోతి శాఖ కార్యదర్శి అల్లాడ సత్యవతి పార్టీ సభ్యులు సీత, రమాదేవి, కృష్ణవేణి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

### ఐటిడిఏ పిఓ రాహుల్







**భద్రాద్రి కొత్తగూడెం/భద్రాచలం/ జులై 24/ అక్షరం న్యూస్ :**

గిరిజన ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా వారి సాంప్రదాయానికి సంబంధించిన వస్తువులు సేకరించి మ్యూజియం గా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ప్రజలందరికీ తెలిసేలా మ్యూజియంను అభివృద్ధిలోకి తేవడానికి కృషి చేస్తానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలోని వస్తువులను తిలకించి గిరిజనుల ఆచార వ్యవహారాలకు సంబంధించిన వస్తువుల గురించి మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు చాలా కట్టుదిట్టంగా ఉంటాయని, ఆచార వ్యవహారాలకు సంబంధించిన ప్రతి వస్తువును జాగ్రత్తగా భద్రపరచుకొని నేటి తరానికే కాక రాబోయే తరాలకు వాటి యొక్క విలువ తెలియజేయడానికి ఈ మ్యూజియం చాలా ఉపయోగపడుతుందని, ఈ మ్యూజియం సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో రావడానికి విస్తృతంగా ప్రచారం చేయాలని, తప్పనిసరిగా మ్యూజియంను అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. అనంతరం మానుబోతుల చెరువు దగ్గర నిర్మాణం చేపడుతున్న డంపింగ్ గ్రామపంచాయతీ వర్కర్లు సేకరించే తడి చెత్త పొడి చెత్తను తరలించే డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నిర్మాణము పనులు వేగంగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత ఈవోకు ఆదేశించారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని వార్డులలో ని తడి చెత్త పొడి చెత్త సేకరించే వర్కర్లతో ఆయన చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త పొడి చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలిస్తున్నామని అలాగే విరిగిపోయిన చెట్లు ఇతర పాత సామాన్లను స్మశాన వాటిక దగ్గర ఉన్న ఖాళీ ప్రదేశంలో తరలించి వాటిని తగలబెడుతున్నామని పిఓకు సిబ్బంది తెలిపారు. అనంతరం వారికి కొన్ని సూచనలు ఇస్తూ వర్షాకాలం నడుస్తున్నందున వార్డులలో మురుగు కాలువలలో చెత్త పేరుకుపోకుండా చూడాలని ఉదయం సాయంత్రం తప్పనిసరిగా తడి చెత్త పొడి చెత్త మరీ ఇతర చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని ఆయన అన్నారు. అనంతరం వై టి సి ని సందర్శించి కస్టమర్ కేర్ రిలేషన్షిప్ శిక్షణ పొందుతున్న విద్యార్థినులతో మాట్లాడి ఇక్కడ అందిస్తున్న శిక్షణను క్రమశిక్షణగా నేర్చుకొని మీలోని నైపుణ్యాలను బహిర్గతం చేసుకొని భవిష్యత్తులో మీరు ఏం కావాలని కోరుకున్నారో సాధించేవరకు సాధన చేస్తూ ఉండాలని, అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. ముఖ్యంగా స్టేజ్ ఫియర్ అనేది మనసులో రావద్దని ఏదైనా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు ధైర్యంగా మాట్లాడాలని ఆయన విద్యార్థినులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, వై టి సి సెంటర్ ఇన్చార్జ్ దివ్య మరియు సపాయి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు పనితీరును మెరుగుపరుచుకోవాలి

### ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/జులై 24/ అక్షరం న్యూస్ : ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపరుచుకొని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చక్కటి విద్య బోధన అందించాలని, సంబంధిత హెచ్ఎం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉపాధ్యాయుల సక్రమంగా విద్యాబోధన చేసేలా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం నాడు భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి పాఠశాలల్లోని పరిసరాలను, తరగతి గదులను, డార్మెటరీ, డైనింగ్ హాలు, పరిశీలించి విద్యార్థులతో సబ్జెక్టుకు సంబంధించిన అంశాలను వారి చేత అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విషపూరితమైన క్రిమి, కీటకాలు పాములు, తేళ్లు సంచరించే అవకాశం ఉందని అందుకు విద్యార్థులు ఎవరిని బయటికి రాకుండా చూడాలని, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత పాఠశాల సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలోని కిచెన్ షెడ్, ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనము అందించాలని అన్నారు. పిల్లలకు సరిపడా డైనింగ్ హాల్, డార్మెటరీ, కాంపౌండ్ వాల్ మంచి నీటి సంపు విడతలవారీగా నిర్మాణం చేపడతామని, ప్రస్తుతం విద్యార్థులకు తాజా కూరగాయలతో వంట చేసి పెట్టాలని మరియు వివిధ రకాల పండ్లను సమయానుకూలంగా అందించాలని హెచ్ఎం కి సూచించారు. అనంతరం పాఠశాలల్లోని స్టోర్ రూమ్, డార్మెటరీ మరియు ఆర్వో ప్లాంట్ విద్యార్థులు బసచేసే గదులను పరిశీలించి శుభ్రత పాటించాలని ఆయన అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రిపూట ప్రత్యేకించి చదువుకోవడానికి నియమించిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా పిల్లలకు వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర చారి, డిఇ హరీష్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**-అన్ని వర్గాల ప్రజలకు అండగా మోడీ 3.0 బడ్జెట్**
**-చేపూరి సత్యనారాయణబిజెపి జిల్లా కార్యదర్శి**



**చొప్పదండి/ కరీంనగర్, జులై 24 (అక్షరం న్యూస్ )**

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి ఏర్పడ్డాక నిన్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని,ఈ బడ్జెట్ పై స్పందించిన ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి అనుగుణంగా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని, ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ఉద్దేశంతో, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి బడ్జెట్ లో పెద్దపీట వేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్ లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం దానికి నిదర్శనమని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు, తదితర అనేక విషయాలను పరిధిలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ ను రూపొందించాలని, దీని ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందని బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు.

ఈ బడ్జెట్ ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు.

# పదవీ విరమణ చేసిన అంగన్వాడీ టీచర్ లకి ఘనంగా సన్మానం

**-పదవీ విరమణ చేసిన చొప్పదండి పట్టణానికి చెందిన**
**-నలుగురు అంగన్వాడీ టీచర్ లు**
**-ఎన్. సరోజన, ఎన్. వినయశీల, సీ. విజయ లక్ష్మి,కె. గంగమ్మ**
**-లకి ఘనంగా సన్మానం**



**చొప్పదండి /కరీంనగర్,జులై 24 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణం లోని అంగన్వాడీ టీచర్ లు పని చేస్తున్న నలుగురు బుధవారం రోజున పదవీ విరమణ చేశారు. చొప్పదండి పట్టణం లోని ఎన్. సరోజన, ఎన్. వినయశీల, సీ. విజయ లక్ష్మి,కె. గంగమ్మ లు అంగన్వాడీ టీచర్ లు విధులు నిర్వర్తించి బుధవారం రోజున పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన అంగన్వాడీ టీచర్ లు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహించడం ఎంతో గర్వం గా ఉందని, ఇన్ని సంవత్సరాలు తల్లి,పిల్లల సంరక్షణ చేయటం , పిల్లలకి విద్యా భోదనలు నేర్పటం ఎంతో ఆనందం గా ఉందని అన్నారు.

పదవీ విరమణ చేసిన అంగన్వాడీ టీచర్ లను చోప్పదండీ పట్టణం లోని గాందీ నగర్ అంగన్వాడీ సెంటర్ లో చొప్పదండి పట్టణానికి చెందిన అంగన్వాడీ టీచర్ లు, ఆయాలు అందరు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి పట్టణానికి చెందిన అంగన్వాడీ టీచర్ లు దేవమణి, బీ.రజిత, డీ.మల్లీశ్వరి, పీ. కోమల, కే. సుజాత, జీ. రాజసులోచన లు, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి నూతన అధ్యక్షులుగా ఉమా శంకర్ నాయుడు ఏకగ్రీవ ఎంపిక



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జులై 24 /అక్షరం న్యూస్ :**

గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ ఏగి సూర్యనారాయణ స్వగృహమునందు గ్రీన్ భద్రాద్రి సర్వసభ్య సమావేశం చేపట్టబడినది. ఈ కార్యక్రమంలో 2024 - 25 సంవత్సరానికి నూతన కమిటీ నియామకం జరిగినది. నూతన అధ్యక్షులుగా అంకి శెట్టి ఉమా శంకర్ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా పామరాజు తిరుమలరావు, కోశాధికారిగా లకావత్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఆర్ రామకృష్ణారెడ్డి, మహిళా కార్యదర్శిగా పూసం రవి కుమారి తదితరులను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగినది . ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి పేరు ప్రతిష్టలు పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని మొక్కలు అధిక శాతం లో నాటి పచ్చదనానికి కృషి చేయాలని నూతన కమిటీకి సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణుమోలకల సుబ్రహ్మణ్యం, లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వరరావు గ్రీన్ భద్రాద్రి ఫౌండర్ చైర్మన్ బొలిశెట్టి రంగారావు, జి. రాజారెడ్డి, కె. అబ్రహం, సోమరౌతు శ్రీనివాసరావు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు ఏగి సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జున రావు, పచ్చి నీలం ముని కేశవ్, కట్ట నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## జులై 28న ఖమ్మంలో జరిగే రాయల చంద్రశేఖర్ సంస్కరణ సభను జయప్రదం చేయండి

### భద్రాచలంలో పోస్టర్ ఆవిష్కరణ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రంగారెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జులై 24/ అక్షరం న్యూస్ :**

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సిపిఐ ఎంఎల్. మాస్ లైన్ పార్టీ. కేంద్ర రాష్ట్ర ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి జులై 16 నైట్ అకాల మరణం చెందాడు. ఆయన భారత విప్లవ ఉద్యమానికి ఎంతో కృషి చేశాడు. ఆయన మృతి బాధాకరమైనది ఆయనను స్మరించుకుంటూ జులై 28న ఖమ్మంలో సంస్కరణ సభను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుపుతున్నాము. ఇందులో భాగంగానే భద్రాచలం డివిజన్ నుండి పార్టీ సభ్యులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా భద్రాచలంలోని పార్టీ కార్యాలయం లో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు కల్పన, డివిజన్ నాయకులు సాయన్న, శివ ,మహేశ్వరి, కుమారి విజయమ్మ, షకీరా ,కృష్ణవేణి, ఫిర్దూస్ ,రమ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తారక రామారావు జన్మదినోత్సవాలు,...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోని కేటీఆర్ జన్మదిన ఉత్సవాలు స్థానిక మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం నందు రోగులకు ఈ సందర్భంగా ఆయనబ్రెడ్, పళ్ళుపంపిణీ చేశారు. తెలంగాణ ఆవిర్భావ ప్రదాత తారక రామారావు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే మొక్కను నాటి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైద్యశాలలోని అనేక లోటుపాట్లను స్వయంగా స్థానిక వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. లోట్లను తక్షణమే తమ పరిధిలోని అవసరాల మేరకు తీరుస్తానని ఆయనహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని టీఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, దొడ్డ రమేష్, జిన్నా, దారా యుగంధర్, రావుల శ్రీను, స్వయం వీరభద్రం, చిన్న బుజ్జి య్య తెలంగాణ మొదటి ఉద్యమకారుడు తెలంగాణ ఆటో శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మందిరం లో అభిషేకాలు

**ఖమ్మం/వైరా జూలై 24 (అక్షరంన్యూస్)**

వైరా లోని వరసిద్ధి వినాయక మందిరంలో గజానన సంకటహర చతుర్దశి పూజలు అభిషేకాలుప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెలలో వచ్చే సంకటహర చతుర్దశి బుధవారం నాడు రావడం చాలా విశిష్టమైనదని పూజారి రాము తెలిపారు. ఓం గజనన గణపతియే నమః అనే మంత్రాన్ని 21సార్లు భక్తులు జపించి స్వామివారికి గరికిన సమర్పించారు అనంతరం మందిరంలో గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ వెంపటి రంగారావు సెక్రెటరీ మాదినేని లక్ష్మణరావు కోశాధికారి రంగా సత్యనారాయణ వినాయక మందిరం గౌరవ అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య లగడపాటి బోసు పోలా వేణు శేషు కుమారి ఏడు నూతల శ్రీదేవి మిట్టపల్లి నరసింహారావు సుధా కమిటీ సభ్యులు రేచర్ల పుల్లయ్య భక్తులు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మరోసారి రైతులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం..

**యూరియా సబ్సిడీ,ఫసల్ భీమాలోబడ్జెట్ కుదింపు రైతులపై భారం..**
**విద్య కు 9000కోట్ల రూపాయలు కోత సిగ్గు చేటు.. వైరా లో నిరసన**
**వ్యవసాయ రంగం కు బడ్జెట్ లో నిధులు కేటాయింపు పెంచాలి...**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**




**ఖమ్మం/ వైరా జూలై 24 (అక్షరంన్యూస్)**

వైరా: 2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో మంగళవారం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసే విధంగా ఉంది. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నది. రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో వ్యవసాయ రంగం ఎరువులు సబ్సిడీ ఫసల్ భీమా , ఉపాధి హామీ పథకం నిధులు తగ్గింపు నిరసిస్తూ బుధవారం తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో వైరా లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదు. పైగా, ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నది. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. కానీ, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలి. కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలి. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదు. సహకార రంగాన్ని బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నది. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదు. వడ్డీమాఫీ పథకానికి 2022-23 సంవత్సరంలో రూ.23,000ల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించింది. పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదు. ఉపాధిహామీ పథకానికి కోతలు పెట్టింది. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూనుకోలేదు. సాగునీటి ప్రాజెక్టులలో పాలమూరు, రంగారెడ్డితో సహా ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వలేదు. విద్య కు 9000 కోట్ల రూపాయలు తగ్గింపు విద్య నాణ్యత పై ప్రభావం చూపి పేద మధ్యతరగతి వర్గాల పిల్లల భవిష్యత్తు ఉపాధి లో తీవ్రంగా నష్టం చేస్తుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బిజెపి పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని రాంబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం
పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాద్, రుద్రాక్షల నరసింహాచారి సిఐటియు మండల కన్వీనర్ బాజ్జోజ్ రమణ, రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు సంక్రాంతి నర్సయ్య యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు, ఎస్ కె నాగుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మేకల మల్లిబాబు యాదవ్**





**ఖమ్మం/ తల్లాడ జూలై 24 (అక్షరంన్యూస్)**

రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జాబితాలో తమ పేరు ను తెలుసుకోవాలని, కామేపల్లి డిసిసిబి పరిధిలో 934 మంది రైతులకు రుణమాఫీ మంజూరు అయిందని, దీనికిగాను రెండు కోట్ల 43 లక్షల 780 రూపాయలు రైతు రుణమాఫీ జరిగిందని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తెలిపారు. బుధవారం కామేపల్లి డిసిసిబి ని డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిందని, గిట్టుబాటు ధర లేక, అప్పులతో సతమతమయ్యారని, డిసిసిబి బ్యాంకులో పాస్ పుస్తకాలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలను బలవంతంగా రికవరీ చేసిందని, కానీ మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమం దేశంలోనే అతి గొప్ప రైతు కార్యక్రమంగా నిలిచిపోయిందని వారు అభివర్ణించారు. ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ రైతు పక్షపాతిక కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామస్వామి, సొసైటీ సీఈవో నాగయ్య, బ్యాంక్ సిబ్బందిచైర్మన్ డైరెక్టర్ ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితోపాటు పుచ్చకాయల అప్పారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సంతకాలు సేకరణ...




**ఖమ్మం/తల్లాడ జూలై 24 (అక్షరంన్యూస్)**

ఖమ్మం టూ టౌన్ పరిధిలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రాపర్తి నగర్ సెంటర్ లో ప్రతి రహదారి తిరుగుతూ పార్టీ శ్రేణులు ప్రజల ఇండ్లకు వెళ్లి సంతకాలు సేకరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొంత కాలంగా వీధులు వెంట భయంకరంగా కుక్కల, కోతుల బెడద బాగా పెరిగింది అని అధికారులు ఈ సమస్యపై తగు జాగ్రత్తలు తెలుసుకోని సమస్య పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారులపై వెళుతున్న చిన్న పిల్లలపై దాడులకు దిగుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు ఫలితంగా నగరంలో దాదాపు అన్ని ప్రధాన రహదారులపై గుంతలు ఏర్పడ్డాయి అని, వెంటనే యుద్ధప్రాతిపదికన గుంతలు పూడ్చుడానికి అధికారులు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరం అంతా పిచ్చి మొక్కలు పెరిగి అంటువ్యాధులు వచ్చే అవకాశాలు పెరిగాయి అని, కార్పొరేషన్ జవాను లతో సమీక్ష జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, శెట్టి రవీందర్, హుస్సేన్, ఫకీరు సాహిబ్, నాగేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి , వాసు, గుమ్మడి బిక్షం , నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి నేత తాండ్ర వినోద్ రావు జన్మదిన వేడుకలు..

**ఖమ్మం/ తల్లాడ జూలై 24 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో బిజెపి ఖమ్మం జిల్లా పార్లమెంట్ నాయకులు వినోద్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం బిజెపి పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు ఆధ్వర్యంలో బిజెపి నాయకురాలు ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి సమక్షంలో కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రజానీకానికి పంపిణీ చేశారు. అనంతరం ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి మాట్లాడుతూ తాండ్ర వినోద రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనిప్రజా సంక్షేమ కోసం పని చేసే వ్యక్తి ప్రజాసంక్షేమ దైవంగా రాజకీయాలకు అతీతంగా పనిచేసే వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, ఎంపీటీసీ తిరుమల దేవి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, జిల్లా కిషన్ మోర్చా నాయకులు బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి సభ్యులు గాదే కృష్ణారావు, రాయల రమేష్,మండల నాయకులు సంగీతం సాయిచంద్, తమ్మిశెట్టి కృష్ణ, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, చల్లా నరసింహారావు, మహేశ్వర్ రెడ్డి, యువమోర్చా ఎల్లంకి సుధాకర్, మండల యువజన నాయకులు చల్లా రాము, సాయి, స్టాలిన్,నరసింహారావు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను అడిషనల్ జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ..






**ఖమ్మం/ వైరా జూలై 24 (అక్షరంన్యూస్)**

బుధవారం జడ్పీహెచ్ఎస్ ఏన్కూర్ పాఠశాలను అడిషనల్ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. అడిషనల్ జాయింట్ కలెక్టర్ పాఠశాల రికార్డులను పరిశీలించి, 10వ తరగతికి వెళ్లి అక్కడి విద్యార్థులను అనేక అంశాలపై పరిశీలించారు. తరువాత పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలలో చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సిహెచ్ శేషగిరిరావు , ఆర్ ఐ నవీన్ కుమార్ ,పాఠశాల ఉపాధ్యాయులు రాఘవరావు, రాధాకృష్ణ, శ్రీధర్ ,కస్తూరి, పుల్లయ్య, శంకర్రావు ,చంద్ర ప్రకాష్, వర్జీనియా, రాంబాబు, నరసింహారావు ,సులోచన, భీమ్ సింగ్, హతీరాం, వీరయ్య, కృష్ణవేణి, ఇక్బాల్, ప్రసాద్ లు పాల్గొన్నారు.



# తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !




నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్‌లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్‌లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు
మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

## పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం

### సమస్యలపై చర్చించేలా అవకాశం మంత్రి సీతక్క

హైదరాబాద్,జూలై24: పదేళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసే వారని, తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీదని అలాంటి నియామకాలపై అధికారంలో వున్నపుడు బీఆర్ఎస్ స్పందించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్‌లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు. అసెంబ్లీ పోడియంలోకి వెళ్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని మంత్రి సీతక్క అన్నారు. గతంలో నిరసనలను అణగదొక్కిన బీఆర్ఎస్.. ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యకరమన్నారు. బీఆర్ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజా స్వామ్యం వుందో అర్థం అవుతుందని, ఉద్యోగాల భర్తీలో వున్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారామె. తండాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నామని, తండాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చే అంశం చర్చిస్తున్నామన్నారు. 1936 నాటి రెవెన్యూ గ్రామాలే ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. కాగా దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌లో ఫ్యూడల్ భావజాలం ఉందని, ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. దేవుడు ఇచ్చిన జన్మకు ఎవరు ఏం చేస్తారన్నారు. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలన్నారు. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారని, ఇతరుల సమర్థతను గుర్తించాలన్నారు. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.



# ఆదాయా పెరిగినా అభివృద్ధి శూన్యం

## బడ్జెట్ కేటాయింపుల తీరుపై సర్వత్రా విమర్శలు




న్యూఢిల్లీ,జూలై24: కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో పెరుగుదల 14.5 శాతం మేర ఉండగా, వ్యయంలో పెరుగుదల 5.94 శాతం మాత్రమే! పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు ఉపయోగిస్తే- యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, ఈ బడ్జెట్లో ఆ మొత్తాన్ని జిడిపిలో ఆర్థికలోటు తగ్గించే అంకెల విన్యాసం వైపు మళ్లించారు. ఇది కార్పొరేట్లను,అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిదారులను సంతృప్తపరిచే చర్యే తప్ప- దేశ ప్రజలకు దోహదపడేది కాదు. ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు జరిపే నిధుల కేటాయింపు బిజెపి హయాంలో అంతకంతకు కుదించుకుపోతోంది. 2022 బ్జడెట్తో పోలిస్తే ఈసారి ఏకంగా రూ.40 వేల కోట్లకు ఎగనామం పెట్టేశారు! ప్రతిపక్షాల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు మరింత ద్రోహం చేయటానికి ఇది దారి తీయొచ్చు! ప్రభుత్వరంగంలోని రూ.50 వేల కోట్ల మేర వాటాల ఉపసంహరణకు ప్రతిపాదించటం మరీ దారుణం. ఈసారి కూడా కేటాయింపుల్లో తీరని ద్రోహం జరిగింది. గొప్ప సాయం అందిస్తున్నట్టు ప్రసంగంలో ప్రవచించినా, నిజంగా చూపిన ప్రేమ శూన్యం. ఎపి విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చటానికి నిర్ధిష్టమైన ప్రస్తావన కానీ, కేటాయింపులు కానీ చేయలేదు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్ల నిధులను అంతర్జాతీయ ద్రవ్య సంస్థల ద్వారా రుణం తీసుకోవటానికి సాయపడతామని చెప్పారే కానీ, గ్రాంటుగా ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఈ అప్పును ఎవరు చెల్లిస్తారో, వడ్డీని ఎవరు భరిస్తారో స్పష్టత లేదు. అప్పు ఇప్పించటమే ఒక ఘనమైన సహాయం అని కేంద్రం మభ్యపెట్టదలిస్తే అది రాష్ట్ర ప్రజలతో క్రూర పరిహాసమే! పోలవరం ప్రాజెక్టు గురించి గొప్ప ప్రస్తావనలు చేసినా, నిధుల కేటాయింపు మీద కానీ, నిర్వాసితులకు పునరావాసం మీద కానీ ఒక్క మాటా లేదు. విశాఖ రైల్వే జోనూ, కడప స్టీలు ఫ్యాక్టరీ ఊసే లేదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరించ బోమని ఆ మధ్య కేంద్ర మంత్రి కుమారస్వామి విశాఖలో కుంటి తుడుపు ప్రకటన చేశారు కానీ, ఈ బ్జడెట్లో అలాంటి భరోసా ఏమీ ఇవ్వలేదు. వెనకబడిన జిల్లాలకు సహాయం జాబితాలో ప్రకాశంను కూడా కలపటం హర్షించదగ్గదే కానీ, కొద్దిపాటి విదిలింపు నిధులతో ఒరిగేదేమీ ఉండదు. ఈ బ్జడెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిపోయినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేయడం తొందరపాటే అవుతుంది. విభజన హామీలను అమలు జరపటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. రాజధాని నిర్మాణానికి, పోలవరం పూర్తికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకూ తగినన్ని నిధులు పొందటం మన హక్కు. గట్టిగా అడిగి, పోరాడి సాధించాలి. లేదంటే ఇలాంటి ప్రసంగాల ప్రహసనాలతో, అంకెల గారడీలతో మళ్లీ మళ్లీ మోసపోతూనే ఉంటాం. రాష్ట్ర విభజన జరిగి, పదేళ్లు గడిచిపోయాక కూడా 'అన్ని హామీలూ అమలు చేస్తా'మన్న దగ్గరే బిజెపి ప్రభుత్వం ఆగిపోవటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

## కేంద్రం ఏమిచ్చింది....గాడిద గుడ్డు !

## నగరంలో కాంగ్రెస్ ఫ్లెక్సీల వార్




హైదరాబాద్,జూలై24: కేంద్ర బడ్జెట్-2024లో తెలంగాణ రాష్ట్రాని అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చింది..? గాడిద గుడ్డు' అంటూ వినూత్న రీతిలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8ఎంపీ సీట్లు గెలిచిందని.. అయితే 8సీట్లు ఇచ్చిన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో దక్కింది మాత్రం గాడిద గుడ్డు అంటూ బ్యానర్లపై పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై బీజేపీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సహా రాష్ట్ర ప్రతిపక్షాలు సైతం మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తెలంగాణ అంటే మీకెందుకంత ద్వేషం అని నిప్పులు చెరుగుతున్నారు. తెలంగాణపై వివక్ష చూపించారని, మాపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధిస్తున్నట్లు కనిపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చినప్పుడు స్వయంగా వెళ్లి స్వాగతం పలికి మరి పెద్దన్న పాత్ర పోషించమని అడిగానని గుర్తు చేశారు. రాష్టాన్ని చిన్నచూపు చూడడం సరికాదని మండిపడ్డారు. తాను మూడుసార్లు స్వయంగా ఢిల్లీకి వెళ్లి నిధులు ఇవ్వాలని మోడీని అడిగినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తమ నేతలు సైతం 18సార్లు కేంద్ర పెద్దలను కలిశారని అయినా చివరికి అన్యాయమే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్జడెట్‌లో తెలంగాణ పదాన్నే నిషేధించారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. తెలంగాణపై ఎందుకంత చులకన భావం అంటూ మండిపడుతున్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో భాజపాకు ఆదరణ పెరిగిందని అలాంటప్పుడు నిధులు కేటాయించకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌తో సమానంగా 8ఎంపీ సీట్లు ఇచ్చినా మీకు సరిపోలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విభజన హామీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించారని, అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు కేటాయించారని చెప్పారు. మరి తెలంగాణ మీకు గుర్తు రాలేదా అంటూ కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పదేపదే తెలంగాణకు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రజలు గుర్తున్నారు కదా, మరి బ్జడెట్ కేటాయింపులు చేసేటప్పుడు ఆ ప్రజలు మీకు గుర్తు రాలేదా? అంటూ మోడీని ప్రశ్నిస్తున్నారు. మీరు చేసిన పనిని తెలంగాణ సమాజం గమనిస్తోందని కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు.

# ఎపిలో అరాచాక పాలనకు నిరసనగా జగన్ ధర్నా

## మద్దతు ఇచ్చిన ఇండియా కూటమి పార్టీలు

## ధర్నాలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్

## మద్దతు ఇచ్చిన పార్టీలకు జగన్ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ,జూలై24: ఏపీలో అరాచకాలు జరుగుతున్నాయంటూ..అందుకు నిరసనగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆందోళనకు దిగారు. జగన్‌తో ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులపై జంతర్ మంతర్ వద్ద ఫోటో ఎగ్జిబిషన్, వీడియో ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు. వైసీపీ ఆందోళనకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మద్దతు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అలాగే శివసేన (ఉద్ధవ్ థాకరే గ్రూప్) ఎంపీ సంజయ్ రౌత్ కూడా వైసీపీ ధర్నాకు మద్దతు పలికారు. సాయంత్రం ధర్నా ముగించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో వైసీపీ ఆందోళనకు హాజరైన ప్రతి ఒక్కరికి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాజరుకాకపోయినా మద్దతు తెలిపిన వాళ్లందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జంతర్ మంతర్‌లో జరుగుతున్న వైసీపీ ఆందోళనకు ఇక్కడికి వచ్చి మద్దతు తెలపడమే కాకుండా రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను చూసి సంఘీభావం తెలిపిన పార్టీల నేతలకు కృతజ్ఞతలు అని చెప్పారు. ధర్నాలో భాగంగా ఏపీ సర్కార్‌పై జగన్ విరుచుకుపడ్డారు. ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 30 వరకు హత్యలు జరిగాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న హేయమైన పనులపై జర్నలిస్టులు ఇకనైనా గళం విప్పాలని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు.

కాగా.. గత రాత్రే ఢిల్లీకి చేరుకున్న జగన్.. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. అలాగే మరో మూడు రోజుల పాటు ఢిల్లీలోనే వైసీపీ అధినేత ఉండనున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పలువురు కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్‌లను జగన్ కోరారు. వీరిని కలిసి రాష్ట్రంలో జరగుతున్న హింసాత్మక ఘటనలను కేంద్ర పెద్దలకు వివరించాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.జగన్ ధర్నాకు జాతీయస్థాయిలో మద్దతు లభించింది. ఇండియా కూటమిలోని పలు పార్టీల నేతలు ఈ దాడులను ఖండించి జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీ నిరసనకు జాతీయస్థాయిలో 8 రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. సమాజ్‌వాదీ, ఐయూఎంఎల్, అన్నాడీఎంకే, శివసేన.. టీఎంసీ, జార్ఖండ్ ముక్తిమోర్చా, వీసీకే, ఆప్ పార్టీల నాయకులు జగన్ కు మద్దతు తెలిపారు. వైసీపీకి మద్దతు తెలిపినవారిలో సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ శివసేన నుండి ప్రియాంక చతుర్వేది, తృణమూల్ కాంగ్రెస్ నుండి నదీముల్ హాక్, అన్నా డీఎంకే నుండి తంబీ దురై వంటి కీలక నేతలు ఉన్నారు. వైసీపీ నేతలపై దాడులను తీవ్రంగా ఖండించిన నేతలు విపక్షాలపై దాడులు, అరాచకాలు సంప్రదాయం కాదని హితవు పలికారు.

# కొరడా ఝుళిపిస్తున్న 'మా '

## అవమానకర కంటెంట్ ప్రసారం

## పలు యూట్యూబ్ ఛానళ్లపై వేటు

హైదరాబాద్,జూలై24: 'మా' సినిమా కళాకారులపై అసభకరమైన,అవమానకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేసినందుకు గాను 25 యూట్యూబ్ ఛానెళ్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఆ అణిచివేతలో భాగంగా 'మా' మరో అడుగు ముందుకు వేసింది. తాజాగా అసత్య వార్తలను పోస్ట్ చేస్తున్న 18 యూట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) తెలిపింది. ఈ మేరకు మా రద్దు చేసిన ఆ యూట్యూబ్ ఛానళ్ల వివరాలను సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఆ క్రమంలో..' మా అసోషియాన్ తరపున, మేము అన్ని యూట్యూబర్‌లు మరియు సోషల్ మీడియా ట్రోలర్‌లను గమనించవలసిందిగా కోరుతున్నాము అంటూ స్పెషల్ రిక్వెస్ట్ హెచ్చరిక జారీ చేసింది. 'మా' సినిమా వాళ్ళ కుటుంబాలకు పరువు నష్టం కలిగించే ట్రోల్ వీడియోలను సైబర్ క్రైమ్ కార్యాలయానికి నివేదించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఇప్పటివరకు ఎటువంటి అసభ్యకరమైన వార్తలున్న, ఫొటోస్ ఉన్న దయచేసి వెంటనే మీ ఛానెల్‌లు మరియు ప్లా÷ల్‌ల నుండి ఆ కంటెంట్‌ను తీసివేయండి' అంటూ ట్విట్టర్ చీ ద్వారా పోస్ట్ చేసింది. ఇకపోతే తాజాగా మా రద్దు చేసిన ఛానళ్లలో 'బ్రహ్మి ట్రోల్స్ 3.0', 'టీకే క్రియేషన్స్', 'డాక్టర్ ట్రోల్స్', 'ట్రోలింగ్ పోరడు', 'అప్‌డేట్ ట్రోల్స్' వంటివి రద్దు చేయబడిన యూట్యూబ్ ఛానల్స్ జాబితాలో ఉన్నాయి. ఇటీవలే నటీనటులపై ట్రోలింగ్ చేస్తున్న యూట్యూబర్లపై మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు చేసింది. అసోసియేషన్ తరపున శివబాలాజీ, రాజీవ్ కనకాల, సీనియర్ నటుడు శివకృష్ణలు డీజీపీని కలిసి తమ ఫిర్యాదును అందజేశారు. 'అణచివేత మొదలైంది. నటీనటులు, వారి కుటుంబాలు మరియు వ్యక్తిగత దాడుల గురించి అవమానకరమైన వ్యాఖ్యలను పోస్ట్ చేసినందుకు..పలు యూట్యూబ్ ఛానెల్‌లు రద్దు చేయబడ్డాయి.ఇది ప్రారంభం మాత్రమే.భవిష్యత్‌లో ఇలాంటి ఛానళ్లపై చర్యలు కొనసాగుతాయని' ఎక్స్‌వేదికగా మా ఇదివరకే పోస్ట్ చేసింది.




# రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

## కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ,జూలై24:ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వందశాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అమృత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు రూపొందించాం. రైల్వే పనులపై డీపీఆర్‌ను నీతి ఆయోగ్ ఆమోదించింది. మరిన్ని అనుమతుల కోసం కొంత సమయం పట్టే అవకాశముంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం. భూమి కేటాయించాలని అధికారులను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారని కేంద్ర మంత్రి తెలిపారు. 'తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ జరిగాయి. రాష్ట్రంలో రూ.32,946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృద్ధి జరిగాయని కేంద్ర మంత్రి వివరించారు.సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కోసం గతంలో కేటాయించిన భూమికి బ్యాక్ వాటర్ సమస్య ఉందని, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించిన తర్వాత నిర్మాణం ప్రారంభిస్తామని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. విజయవాడ ఏరుపాలెం నుంచి అమరావతికి కృష్ణనది మీదుగా రూ.2,047కోట్లతో 56కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. అమరావతి రైల్వే లైన్ కోసం నీతి అయోగ్ అనుమతి ఇచ్చిందని, ప్రాజెక్టు పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. విజయవాడ నుంచి ముంబైకు వందే భారత్ సాధ్యం కాదని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. తెలంగాణలో గడిచిన 10ఏళ్లలో 437 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణం జరిగిందన్నారు. దేశంలో రూ.1.9లక్షల కోట్లతో రైల్వే సేఫ్టీ కోసం కేటాయింపులు చేసినట్లు ఆయన వెల్లడించారు. రైల్వే ప్రమాదాలు యూపీఏ హయాంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో 60శాతం తగ్గాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై తీర్మానం

### ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ

### కేంద్రం తీరు తదితర అంశాలపై వాడీవేడీగా సభలో చర్చ

### నీతి ఆయోగ్ భేటీని బహిష్కరిస్తున్నట్లు సిఎం ప్రకటన

### తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్

హైదరాబాద్,జూలై24: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించిన అసెంబ్లీ కేందరం తీరును నిరసిస్తూ ..ఏకగ్రీవంగా తీర్మానానికి బుధవారం తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 'కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు అన్యాయం' అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలిపాయి. బీజేపీ మాత్రమే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించింది. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందని తీర్మానంలో పేర్కొన్నారు. బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని శాసనసభ కోరింది. ఎన్నోమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని సిఎం అన్నారు. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌పై కూడా రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద దీక్ష చేయడానికి సిద్ధమని ప్రకటిస్తామన్నారు. విపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసం కేసీఆర్ ముందుకు రావాలన్నారు. మీరు తేదీ నిర్ణయించండి.. మేము దీక్షకు సిద్ధమని ప్రకటించారు. ప్రధానిని ఎన్నో అడిగాం.. ఒక్కటీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క అసంతృప్తి వ్యక్తం చేశారు. మా ప్రతిపాదనలు కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరించిందన్నారు. కేంద్రం తీరుతో రాష్ట్రాలన్నీ ఆలోచనలో పడ్డాయి. తెలంగాణను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.

ఈ క్రమంలో నిరసనలో భాగంగా నెల 27న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తొలి నిరసన తెలియ చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అని అసెంబ్లీలో ప్రకటించారు. నీతి ఆయోగ్ సమావేశాన్ని ఇతర సీఎంలు కూడా బరిష్కరించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ , కర్ణాటక సీఎం సిద్ధ రామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌వీందర్ సింగ్ సుఖు నీతి ఆయోగ్ మీటింగ్‌కు హాజరు కావడం లేదు. తమ పార్టీ ముఖ్యమంత్రులు ముగ్గురు ఈ సమావేశానికి హాజరు కారని కాంగ్రెస్ ఢిల్లీలో ప్రకటించింది. బడ్జెట్‌లో కేంద్రం చూపిన వైఖరిపై బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. వారు నీతి ఆయోగ్ సమావేశానికి గైర్హాజర్ అయ్యే విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అంతకుముందు రాష్ట్ర ప్రయోజనాలకోసం అందరం కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి అందరం కలిసి కేంద్రంతో పోరాటం చేద్దామన్నారు. తాము ప్రవేశపెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని, మూసీ ప్రక్షాళనకు నిధులు కావాలని అడిగామని అన్నారు. తాము పెట్టిన చర్చకు విపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఎ÷-లోర్ లీడర్ గా పనిచేశారని, మాజీ మంత్రి కేటీఆర్ సీఎం పై మాట్లాడిన తీరు బాగాలేదని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వాలని కోరారు.

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణ

### బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క

హైదరాబాద్,జూలై24:తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. బుధవారం బడ్జెట్ అన్యాయాలపై చర్చించిన అనంతరం శాసనసభ నేటికి వాయిదా పడింది. మధ్యాహ్నం సభ తిరిగి ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. తర్వాత బడ్జెట్‌పై చర్చ జరగనుంది. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.కాగా, శాసనసభలో బుధవారం తెంగాణకు అన్యాయం' అనే తీర్మానంపై చర్చ జరిగింది. అన్ని పార్టీల నేతలు ఈ తీర్మానంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. బీఆర్ఎస్ తరఫున పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో మాట్లాడారు. తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.



## వైద్య సేవ రత్న అవార్డు గ్రహీత పనకంటికి సత్కారం



**జ్యోతి నగర్ జులై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైద్య సేవ రత్న అవార్డు అందుకున్న బసంత నగర్ ప్రభుత్వ వైద్యశాల ఫార్మసిస్టు పనకంటి సత్యనారాయణ ను సామాజిక స్వచ్ఛంద సేవకులు. డాక్టర్ దేవీ లక్ష్మీనరసయ్య. మాజీ ఎంపిటిసి తన్నీరు కనకయ్య. దాసరి బాబు బుధవారం సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగి తాను జీతం తీసుకుంటూ పని చేయడమే కాకుండా మానవయ్య కోణంతో పేద ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించి హృదయాలకు దగ్గరగా ఉండే వ్యక్తిగా కరోనా విపత్కర పరిస్థితిలో చాలామందికి ధైర్యం చెప్పిన ఫార్మసిస్టు పనకంటి సత్యనారాయణ అని సామాజిక స్వచ్ఛంద సేవకులు దళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య అన్నారు. సత్యనారాయణ ను శాలువాలతో కప్పి మేమేంటో అందజేశారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**- ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం వెంటనే ఇవ్వాలి**



**ఆల్వాల్, అక్షరంన్యూస్:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్ తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి , శాధి ముబారక్ 58 మంది లబ్ధిదారులకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఅర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద కుటుంబాలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని భావించి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతిష్టాత్మకంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు సమయంలో ఆర్థిక సాయంతో పాటు అదనంగా తులం బంగారం కూడా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. ఇంతవరకు ఏ ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదు. కాబట్టి దానిని త్వరగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో విజయ కుమార్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మీనా ఉపేందర్ రెడ్డి,నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ఉపేందర్ రెడ్డి, డిల్లి పరమేశ్, శరణగిరి, జావేద్, అఫ్జల్, బషీర్, పవన్, రేవంత్, శోభన్, సరిత తదితరులుపాల్గొన్నారు.

## పుట్ట వినయ్ కుటుంబ సభ్యులకు పరామర్శ



**శేరిలింగంపల్లి జూలై 24 అక్షరం ప్రతినిధి:** గుండెపోటు తో ఇటీవల మృతిచెందిన లింగంపల్లికి చెందిన పుట్ట రమేష్ గౌడ్ కు టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, టియుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు బుధవారం నివాళులర్పించారు. శేరిలింగంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్ తండ్రి పుట్ట రమేష్ గౌడ్ ఈ నెల 14వ తేదీన గుండెపోటు తో మృతిచెందిన విషయం తెలిసిందే. శోకసంద్రంలో ఉన్న వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను బుధవారం అల్లం నారాయణ, ఆస్కాని మారుతి సాగర్ లు టియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఫైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లతో కలిసి పరామర్శించారు. లింగంపల్లిలోని వినయ్ కుమార్ నివాసంలో రమేష్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ వినయ్ కుమార్ తండ్రి రమేష్ గౌడ్ ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్**



**పెద్దపల్లి టౌన్ జూలై 24 అక్షరం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమత రెడ్డి హాజరై జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐటీ రంగాన్ని దేశంలో అగ్ర భాగాన నిలబెట్టారని మున్సిపల్ పట్టణ విభాగంలో అనేక మార్పులు చేర్పులు చేసి విధానంలో సరళీకృతం చేశారని అంతేకాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ చేస్తున్న అబద్ధాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలకు వివరించడంలో దీటుగా ఉంటూ పార్టీని ముందుకు నడిపిస్తున్న యువ నాయకుడని పేర్కొన్నారు అనేక పరిశ్రమలను తెలంగాణకు రప్పించి ఉద్యోగ అవకాశాలను సృష్టించాడని రాబోయే రోజుల్లో దేశంలోనే ప్రముఖ నాయకుడిగా వెలుగొందాలని కోరుకుంటూ ఇలాగే మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో ఎల్లకాలం చల్లగా ఉన్నారని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్ కౌన్సిలర్లు పస్తెం హనుమంతు పెంచాల శ్రీధర్ పెద్ది వెంకటేష్ పూదరి చంద్రశేఖర్ నాంసాని సురేష్ బాబు రేవల్లి స్వామి కనుకుర్తి కార్తీక్ కో ఆప్షన్ సభ్యులు రహీం జావిధులతోపాటు బిఆర్ఎస్ పట్టణ నాయకులు వెన్నం రవి కాశిపాక వాసు పల్లె మధు కమటం శ్రీధర్ లవన్ కుమార్ నాగరాజు అఖిల్ ముభాషీర్ శ్రీనివాస్ కర్రె దేవేందర్ రెడ్డి మహేష్ లు మరియు మండల పార్టీ నాయకులు సలేంద్ర రాములు తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీపై అధికారుల పరిశీలన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 24.:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ అమలుపై జనగామ ఆర్డీవో కొమురయ్య బుధవారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ, ఎస్ బి ఐ బ్యాంకులను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఎస్ బి ఐ మేనేజర్ మైనావతి, ఏపీజీవీబీ ఫిల్డ్ ఆఫీసర్ తిమ్మప్ప, అకౌంట్ ఆఫీసర్ బుచ్చయ్యను రుణమాఫీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీకి సంబంధించిన ప్రయోజనాలను రైతులకు సకాలంలో అందేటట్లు చేయాలని ఆర్డీవో కొమురయ్య బ్యాంకు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురం యుగేందర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎవో కాకి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రీజియన్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ కన్స్ట్రక్షన్ లేబర్ యూనియన్‌కు నూతన సారధులు



**జ్యోతి నగర్ జులై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి కేంద్రంగా పనిచేస్తున్న ఐ ఎన్ టి యు సి అనుబంధ కార్మిక యూనియన్ రామగుండం రీజియన్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ కన్స్ట్రక్షన్ లేబర్ యూనియన్ నూతన ఉపాధ్యక్షుడిగా అన్నపూర్ణ కాలనీకి చెందిన గోశిక రవిని నియమిస్తూ ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ యూనియన్ కు కార్యదర్శిగా నరాషలపల్లి కి చెందిన బొద్దున శ్రీనివాసు ను నియమించారు. ఎన్ టి పి సి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ సిహెచ్ పీ లో పనిచేస్తున్న ఐఎన్టీయూసీ కార్యకర్తలైన ఈ ఇద్దరికీ యూనియన్ లో ప్రాధాన్యత కల్పిస్తూ ఉపాధ్యక్షులు కార్యదర్శి పదవులు కట్టబెట్టారు. ఈ మేరకు బుధవారం ఎన్ టి పి సి లో బాబర్ సలీం పాషా ఈ ఇద్దరికీ నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి భూములచేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహమ్మద్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్ష

**- బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా. ఐలయ్య యాదవ్**



**ఓదెల/ పెద్దపల్లి జులై 24(అక్షరం న్యూస్):** నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమ లేదని నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని బడ్జెట్లో తెలంగాణకు గుండుసున్న చూపెట్టడం దుర్మార్గమైన చర్యని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించింది నీళ్లు నిధులు నియామకాల కోసమని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. అని కోణాల్లోనూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిరాశే ఎదురైందని, ఏ ఒక్క రంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు. తెలంగాణకు నిధుల కేటాయింపు ఊసే లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రకటించిన 2024-2025 బడ్జెట్ పూర్తి నిరాశాజనకంగా ఉందని అన్నారు. విభజన హామీలు, హక్కుగా తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి ప్రస్తావించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై ఎలాంటి భరోసా ఇవ్వలేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ ఉసేలేదే కేవలం కుర్చీ కాపాడుకోవడానికి ఆంధ్ర బీహార్ల బడ్జెట్ లాగా ఉందని , తెలంగాణపై బిజెపి ప్రభుత్వానికి ఎందుకు ఇంత చిన్నచూపు అని ప్రశ్నించారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఎదుట ధర్నా చేస్తుంటే బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్లో సింగరేణి కార్మిక గురించి మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రామారావు గార్ల నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోట సత్యనారాయణ రెడ్డి , చోపరి రాజయ్య , బోడ కుంటి చిన్న స్వామి ,గాజుల శివశంకర్ , పడాల రాజు ,తీర్థలా రాజారామ్ ,గోపతి మల్లయ్య , బుద్దె రామస్వామి ,ముద్దసాని చేరలు , రాంనేని కుమార్ ,గంధం మల్లయ్య , మారం తిరుపతి రెడ్డి ,బోగే సురేష్ కర్ర లక్ష్మ రెడ్డి , మల్లేశం , వంగ శ్రీను , గుండవేణి కానుకయ్య , తుమ్మల బాపు ,హన్మాంతారావు ,రాజికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో నిధులు నిల్



**- రాష్ట్ర విద్యారంగం పట్ల కక్ష కట్టిన కేంద్ర ప్రభుత్వం**
**- విభజన హామీల ప్రకారం తెలంగాణకు రావాల్సిన విద్యాసంస్థలు గాలికి వదిలేసిన కేంద్ర ప్రభుత్వం**
**- దేశీయ యూనివర్సిటీలకను నిర్వీర్యం చేసేందుకు కుట్ర**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: ఫహీమ్ దాదా**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.24/ అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యకు అధిక నిధులు కేటాయించకపోవడం దుర్మార్గపు చర్య అని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె.ఫహీమ్ దాదా అన్నారు . దేశంలోని యూనివర్సిటీలలో అభివృద్ధి చేయకుండా విదేశీ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ దేశీయ యూనివర్సిటీలకను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తెలంగాణ విభజన హామీల్లో ఉన్న విద్యా సంస్థలను కేటాయించకుండా తెలంగాణ పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతుందని అన్నారు. తెలంగాణకు సంబంధించి విభజన హామీల్లో ఉన్న ట్రిపుల్ ఐటీ, జిల్లాకు ఒక నవోదయ పాఠశాల, జిల్లాకు ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం, గిరిజన యూనివర్సిటీలకి నిధులు కేటాయించకుండా బిజెపి ప్రభుత్వం తెలంగాణ విద్యారంగంపై తన కుట్రను వెల్లడించిందని, రాష్ట్రంలో విద్యను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఫెలోషిప్స్ ఇవ్వకుండా కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందనీ, కేంద్ర ప్రభుత్వం విద్యకు పది శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2 నుండి 3 శాతం వరకే కేటాయించి విద్యా పట్ల నిర్లక్ష్యం వహించడం దుర్మార్గం చర్య అని షాహిద్ అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తా





**- ఎస్పీ రోహిత్ రాజు ..**
**-పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు కాన్ఫరెన్స్ హాలు, ఓపెన్ జిమ్ ప్రారంభం**



**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై24/అక్షరం న్యూస్ :** హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాలు, ఓపెన్ జిమ్ ను ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎస్పీ పాల్గొన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ సందర్భాలలో సమావేశమయ్యేందుకు వీలుగా కాన్ఫెరెన్స్ హాలును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేసారు. జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బందికి వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పోలీసు అధికారుల విశ్రాంత భవనాన్ని పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,సత్యనారాయణ,నాగరాజు రెడ్డి,జితేందర్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు, కృష్ణారావు,లాల్ బాబు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- భారీ సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు**





**శేరిలింగంపల్లి జూలై 24 అక్షరం ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామ రావు పుట్టినరోజు సందర్భంగా చందానగర్ మున్సిపల్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజా రంగారావు శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలు భారీ ఎత్తున నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి , కేటీఆర్ పుట్టినరోజు రోజు మాగజిన్ ను ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మాధవరం రంగారావు, కొమండ్ల శ్రీనివాస్ రెడ్డి. పురుషోత్తం యాదవ్ .భాస్కర్ రావు. కొండల్ రెడ్డి, హరీష్ రావు, రవి యాదవ్. భద్రన్న బిఎస్ఎన్ కిరణ్ యాదవ్. మీద్దల మల్లారెడ్డి. తిరుమలేష్. గోపరాజు శ్రీనివాస్. జంగయ్య యాదవ్. దారుపల్లి నరేష్. బిక్షపతి, యాదగిరి, కాశీనాథ్. రాజు ముదిరాజ్. రోజా. బాబు మోహన్ మల్లేష్. జనార్ధన్ గౌడ్. బాబాయ్. జమీర్. గణేష్ రెడ్డి. దొంతి చిన్న. రమేష్ గౌడ్. రేవల్ల జమ్మయ్య. పట్లోళ్ల నరసింహారెడ్డి. అనిల్ సింగ్. ప్రభాకర్ గౌడ్. పద్మ. విజయలక్ష్మి. లావణ్య భాగ్య. సౌజన్య. శ్రీలత మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## యువతను నిరాశ పరిచిన యూనియన్ బడ్జెట్

**- ఉపాధి కల్పన కోసం కొత్త పథకాలు లేవు**



**పెద్దపల్లి టౌన్ జూలై 24 అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024–25 ఆర్థిక సంవత్సరానికి యూనియన్ బడ్జెట్ సామాన్య ప్రజలకు మరియు కార్పొరేట్ అనుకూలతకు నిరాశ కలిగించిందని అన్నారు ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణ అనంతరం వారు మాట్లాడుతూ స్వదేశీ మరియు విదేశీ సంస్థల కోసం కార్పొరేట్ పన్నులు భారీగా తగ్గించబడ్డాయని 10 సంవత్సరాల గా 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే కొత్త ఉపాధి నైపుణ్య పథకం గురించిన వాగ్దానాలు ఇప్పటికే ఉన్న 'స్కిల్ ఇండియా' విఫలమైనట్లు చూపుతున్నాయి ఏటా 2 కోట్ల ఉద్యోగాల సృష్టి మోదీ హామీ ఇప్పటికీ జుమ్లాగానే మిగిలిపోయిందని కూడా మనం గమనించాలని ప్రభుత్వ రంగాలు పిఎస్ యులలో దాదాపు 30 లక్షల ఖాళీలను భర్తీ చేయడం గురించి ప్రస్తావించలేదని ఎంఎన్ఆర్ఈజిఏ బడ్జెట్‌లో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని ఇటీవలి కాలంలో వరుస ప్రమాదాలు జరిగినా బడ్జెట్‌లో రైల్వే భద్రత గురించి ప్రస్తావించలేదని అన్నారు మొత్తానికి ఈ బడ్జెట్ యువతకి వ్యతిరేకంగా ప్రజావ్యతిరేకమైనది మరియు కేవలం భాజపా కార్పొరేట్ మాస్టర్లకు మాత్రమే ఉపయోగపడుతుందని అని తెలిపారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిక

**- పార్టీలోకి ఆహ్వానించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి జూలై 24 అక్షరం ప్రతినిధి:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి, గోపనపల్లి తాండ కు చెందిన కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, సత్య, శ్రీకాంత్, రాజేష్, రామకృష్ణ, కుమార్, గిరి, సుమన్, మణికంఠ, శ్రీశైలం, వెంకటేష్ గచ్చిబౌలి డివిజన్ లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై గచ్చిబౌలి డివిజన్ బీజేపీ కార్యాలయం లో బీజేపీ పార్టీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కునే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, శేఖర్, ప్రభాకర్, ప్రకాశ్ , మహేష్, రమేష్, రంగస్వామి, చిన్న, నర్సింగ్ రావు, శ్రీకాంత్, మధు, నరసింహా ,గోవర్ధన్, సింధు, విష్ణు,సురేష్,శంకర్, స్థానిక నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణంలో ఇంటింటికి మొక్కలను అందించాలి


**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి టౌన్ జూలై 24 అక్షరం న్యూస్ :** మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా వార్డు ఆఫీసర్లతో కమిషనర్ ఆకుల వెంకటేష్ బుధవారం సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటికి పూలు పండ్ల మొక్కలను అన్ని వార్డులో అందేలా చూడాలని ఇంక ఏమైనా మిగిలి ఉన్నట్లయితే ఇంటి యజమానులకు అందించాలని అన్నారు అలాగే అవెన్యూ ప్లాంటేషన్స్ రోడ్డుకు ఇరువైపులా చెరువు కట్టలపైన ఎస్సారెస్పీ కాలువల పైన నాటాలని నాటిన మొక్కలు సంరక్షించలని అన్నారు గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని బ్లీచింగ్ ఫాగింగ్ ప్రతిరోజు జరగాలని అన్నారు విధీకుక్కల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కలిపించాలని తెలిపారు తమ యొక్క వార్డులో స్ట్రీట్ లైట్స్ సరిగ్గా లేనట్లయితే వెంటనే సంబందిత ఎలాక్ట్రిషన్ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లలో ఉంటున్న ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రానికి తరలించి వారికి భోజన సదుపాయం కలిపించడం జరుగుతుంది అని ఇంక ఎవరైనా బాధితులు ఉంటే వారిని కూడ పునరావాస కేంద్రానికి తరలించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు అలాగే వార్డు ఆఫీసర్లు తమ యొక్క వార్డులో ప్రతి రోజు మీ వార్డ్ మెప్మా ఆర్పీ ఆశ సిబ్బంది చే డ్రైడే ఫ్రేడే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈకార్యక్రమంలో ఏఈ సతీష్ టిపిఓ తిరుపతమ్మ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు


## 12 దాటిన డిప్యూటీ తహసీల్దార్ జాడేది..!

**- ఖాళీగా దర్శనం ఇచ్చిన కుర్చీ**




**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 24(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 దాటిన డిప్యూటి తహసీల్దార్ కుర్చీ ఖాళీగా దర్శనమిచ్చింది. ఆయనతో పని ఉన్నవారు వెనుదిరిపోతున్న పరిస్థితి నెలకొంది. కార్యాలయానికి తహసీల్దార్ సమయానికి హాజరైన, కింది స్థాయి సిబ్బంది తరుచు సమయపాలన పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, పాత పహనీలు అవసరం ఉన్నవారికి సిబ్బంది విధుల్లో లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రామగుండం ఎం. వి. ఐగా సంతోష రెడ్డి బాధ్యతల స్వీకరణ



**.జ్యోతి నగర్ జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా కే సంతోష్ రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ ఏం వి ఐ గా కొనసాగిన భీమ్ సింగ్ భద్రాది కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సిద్దిపేట నుండి కే సంతోష్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారం ఉదయం ఆయన స్థానిక ఇన్చార్జి ఏ ఎమ్ వి ఐ, మధు నుండి బాధ్యతలు స్వీకరించగా ఆయనకు స్థానిక సిబ్బంది జి రఘుపతి ఎండి నసీరుద్దీన్ లు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

### రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ ఎదుట

# లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా






**జ్యోతి నగర్ జులై 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఆర్.ఎఫ్.సి.ఎల్ కంపెనీ యూరియా లోడింగ్ విషయంలో గోదావరిఖని ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు తంగెడ పాండు రంగా రావు, ప్రధానకార్యదర్శి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సంతోష్ రావు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కంపెనీ ఎదుట లారీ యజమానులు, డ్రైవర్లు క్లీనర్లు %ఉ% సమీప ప్రభావిత గ్రామ ప్రజలతో కలిసి మహా దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఫ్యాక్టరీ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లు ప్లకార్డులు ధరించి తమకు న్యాయం చేయాలని యూరియా లోడింగ్ పెంచాలని నినాదాలు చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా డ్రైవర్లు యజమానులు క్లీనర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ, ఆర్.ఎఫ్ సి ఎల్ కంపెనీ లారీ యజమానుల పట్ల మొండి వైఖరిని ప్రదర్శిస్తూ, కంపెనీలో ఉత్పత్తి అయిన యూరియాను కేవలం వ్యాగన్ల ద్వారానే సరఫరా చేస్తున్నదని, కంపెనీ పునర్నిర్మాణం కోసం ఇక్కడి స్థానిక నాయకులు, సమీప గ్రామ ప్రజలు, అన్ని వర్గాల ప్రజలు ఎన్నో కష్టనష్టాలను, త్యాగాలను ఓర్చుకుంటే, నేడు కనీసం కంపెనీ మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని, అన్నారు. గోదావరిఖని ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దాదాపుగా 800 మంది లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు మరియు పరోక్షంగా దాదాపుగా 5000మంది కేవలం లోడింగు పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, తెలిపారు. ఆర్.ఎఫ్.సి.ఎల్ కంపెనీ ప్రారంభమైందంటే తమకు లోడింగ్ దొరుకుతుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన మాకు కంపెనీ అధికారుల తప్పుడు, అనాలోచిత నిర్ణయాల వల్ల ఉపాధి కరువవుతుందని విమర్శించారు. బాధతో,ఆవేదనతో నేడు తమ ప్రధాన న్యాయమైన డిమాండ్లు అయిన రోడ్డు మార్గం ద్వారా లారీలలో కంపెనీలో ఉత్పత్తి అయిన యూరియాను సరఫరా చేయించాలని, టెండర్ల విషయంలో స్థానిక రోడ్డు రవాణా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అదేవిధంగా ఉత్పత్తి అయిన యూరియాను వ్యాగన్ల ద్వారా కోటా తగ్గించి లారీల ద్వారా రవాణాను పెంచేలా చేయాలనీ డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్నామని ఇకనైనా కంపెనీ అధికారులు తమ నిర్ణయాలను మార్చుకొని ఇక్కడ స్థానిక లారీల ద్వారానే ఉత్పత్తి అయిన యూరియాను రవాణా చేయడానికి అవకాశం కల్పించాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని పత్రికాముఖంగా కోరడం జరిగిందనీ అన్నారు. ఈ న్యాయమైన ధర్నాకు గోదావరిఖని ఏరియా డ్రైవర్ల సంఘం, మెకానిక్ల సంఘం, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పూర్తి స్థాయిలో మద్దతు తెలిపి, పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో లారీ యజమానుల సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శి బాబురావు, కోశాధికారి నరసింహారెడ్డి, ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శి మురళి, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్, డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు బాట్టు రవి గార్లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు మరియు సమీప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో తారక రాముడి జన్మదిన వేడుకలు





**ఓదెల/ పెద్దపల్లి జులై 24(అక్షరం న్యూస్) :** ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా బి ఆర్ యస్ యువజన ఓదెల మండలాధ్యక్షుడు , మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల . తారక రామారావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని చెప్పి ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మ్యడగొని శ్రీకాంత్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండేటి మధు యాదవ్ ఓదెల గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్, బుద్దే పోశెట్టి ఆలయ డైరెక్టర్ లు చింతం వెంకటస్వామి చింతం మొగిలి మద్దెలశ్రీనివాస్, మెరుగు మణికంఠ, కర్ణ కంటి అంజిరెడ్డి, రాచర్ల కుమార్, భోగి సదనందం గడ్డం అజయ్, జీడి శివరాజ్ గడ్డం శ్యామ్ శ్రావణ్ ,రవి అరవింద్ కిరణ్ ప్రవీణ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు






**- బీసీ డిక్లరేషన్ అమలు చెయ్యకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం**

**- బిజేపి రామగుండం ఇంచార్జ్ లికందుల సంధ్యారాణి**

**జ్యోతి నగర్ జులై 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభలో ప్రభుత్వం ఎర్పడిన ఆరు నెలల్లో బీసి డిక్లరేషన్ ని అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చెయ్యకుండా కాలయాపన చేస్తున్నారని రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి అన్నారు.ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఎ ఒక్క హామీని నెరవేర్చకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.దీనికి నిరసనగా భారతీయ జనతా పార్టీ ఓబీసి మొర్చా ఆద్వర్యంలో బిజేపి నాయకులంతా కలిసి రామగుండం నియొజకవర్గంలోని అన్నీ మండల రెవెన్యూ కార్యాలయాలలో నిరసన తెలియజేస్తూ ఎమ్మార్వో కి వినతి పత్రాలని అందజేయడం జరిగిందన్నారు..ఇందులో భాగంగా బుధవారం రామగుండం మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆద్వర్యంలో రామగుండం మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారి గారికి వినతి పత్రాన్ని అందజేడం జరిగిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల మానిఫెస్టోలో మరియు ఎన్నికల



సమయంలో ఎర్పాటు చేసిన సభలలో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఇచ్చిన హామీలలో ఎ ఒక్క హామీని నిలబెట్టుకోలెదన్నారు. బీసీ గణన పూర్తి చేసి బీసి కమీషన్ ఇచ్చిన నివేధిక అధారంగా 23 శాతం ఉన్న బీసి రిజర్వేషన్లని 43 శాతం పెంచుతామని, అలాగే కన్స్ట్రక్షన్ అండ్ మెంటనెన్స్ కాంట్రాక్ట్ ఉద్యోగాలలో 42% అవకాశం కల్పిస్తామని అనడం జరిగిందన్నారు.మెరిట్ తో సంబంధం లేకుండా బీసి విధ్యార్థులకి ఉచితంగా విధ్యని అందజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు..యాదవులకి రెండవ విడిత గోర్రెల పంపిణి కార్యక్రమంలో లబ్దీదారులకి అకౌంట్లలో రెండు లక్షల రూపాయలని నేరుగా వెయ్యడం జరుగుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు..అన్ని రకాలుగా బీసిలకి హామీలు ఇచ్చి బీసీలని అనగదోక్కె కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని అన్నారు..దీనికి నిరసనగా ఈ నిరసన కార్యక్రమాలని చేపట్టడం జరుగుతుందన్నారు..ప్రభుత్వం ఎర్పడిన ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత ఎర్పడిందని ఇందుకు సాక్ష్యం మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనం అన్నారు..ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు మేరుగు హన్మంతు గౌడ్,క్యాతం వెంకటరమణ మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్,గుండబోయిన భూమన్న,కోడూరి రమేష్,గోపగాని నవీన్ గౌడ్,పిడుగు క్రిష్ణ,జక్కుల నరహరి, అందే రాజ్ కుమార్,జక్కుల ప్రవీన్,పద్మ,మనోహర,అలకుంట మహేష్,గోగుల రమేష్,శ్రీకాంత్ బత్తుల తదితరులు పాల్గోన్నారు.

# కేటీఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని అన్నదానం

**జ్యోతి నగర్ జూలై 24 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎన్ టి పి సి పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సాయి సేవ సమితి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పిల్లల మధ్య కేక్ కటింగ్ చేసి మధ్యాహ్నం బడి పిల్లలకు అన్నదానము చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బుర్ర శంకర్ గౌడ్,మూడవ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ కృష్ణవేణి మరియు ప్యాక్స్ వైస్ చైర్మన్ ధరణి పోచం నాయకులు ఈదునూరి శంకర్ వల్లాల మల్లేష్ వీరలాల్ దాసరి ఆనంద్ కంది సతీష్ కుమారస్వామి రాము వేణు మామిడాల రాము కరుణాకర్ జనగామ శంకర్ మహిళా నాయకులు శాంత,కొండ్రు రమ,మూడపు లక్ష్మి, మరియు రాంపల్లి శ్రీనివాస్,ఈదునూరి అశోక్ కార్యకర్తలు పాల్గొన్నారు .



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609